తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్
బుధవారం
13 మార్చి 2024
సంపుటి : 01
సంచిక : 285
పేజీలు : 8
వెల రూ.5.00
Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

- ఆడబిడ్డల ఆశీర్వాదం వల్లే కాంగ్రెస్‌కు అధికారం
- మహాలక్ష్మి స్వశక్తి మహిళ' పథకాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్



తరంగాలు-హైదరాబాద్,

తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆడబిడ్డల ఆశీర్వాదం వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన సభలో 'మహాలక్ష్మి స్వశక్తి మహిళ' పథకాన్ని సీఎం ప్రారంభించారు. మాట తప్పకుండా.. మడమ తిప్పకుండా సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే ఏపీలో పార్టీకి తీవ్ర నష్టమని తెలిసినా మనకు రాష్ట్రం ఇచ్చారు. కానీ, కేసీఆర్ పదేళ్లపాటు మహిళలు, ఆడబిడ్డలను పట్టించుకోలేదు. అందుకే మహిళల ఉసురు తగిలి ఆయన పదవి పోయింది. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తే.. కేసీఆర్ కుటుంబానికి కడుపుమంటగా ఉంది. ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం వద్దంటూ ఆటో డ్రైవర్లతో ధర్నా చేయించారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించే రాజీవ్ ఆరోగ్యశ్రీని కేసీఆర్ నిర్వీర్యం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన -మిగతా 2 లో

## దేశవ్యాప్తంగా మరో 10 వందే భారత్ రైళ్లు

-జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోడీ
-వర్చువల్ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం రేవంత్



తరంగాలు-న్యూఢిల్లీ/హైదరాబాద్,

ఒకేసారి దేశవ్యాప్తంగా 10 వందే భారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను వర్చువల్ విధానంలో ప్రధాని మోదీజెండా ఊపి ప్రారంభించారు. వీటితో మొత్తం ఈ రైళ్ల సంఖ్య 51కి చేరుకుంది. ప్రధాని మోదీ ప్రారంభించిన రైళ్లలో సికింద్రాబాద్-విశాఖపట్నం, అహ్మదాబాద్-ముంబై సెంట్రల్, మైసూరు-డాక్టర్ ఎంజీఆర్ సెంట్రల్ (చెన్నై), పాట్నా-లక్నో, న్యూ జల్పైగురి-పాట్నా, పూరీ-విశాఖపట్నం, లక్నో-డెహ్రాడూన్, కలబురగి - సర్ ఎం విశ్వేశ్వరయ్య, రాంచీ - వారణాసి, ఖజురహో- ఢిల్లీ (నిజాముద్దీన్) ప్రాంతాలు ఉన్నాయి. ఈ రైళ్లు 45 రూట్లలో ప్రాయణించనున్నాయి. పూరీనుంచి విశాఖ, సికింద్రాబాద్ నుంచి విశాఖ మధ్య వందేభారత్ పరుగులు మొదలయ్యాయి. అహ్మదాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ రెండు సహా మొత్తం 10 కొత్త హైస్పీడ్ వందే భారత్ రైళ్లను ప్రధాని నరేంద్ర -మిగతా 2 లో



## కాంగ్రెస్ రెండో జాబితా విడుదల


తరంగాలు-న్యూఢిల్లీ,

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల రెండో జాబితాను కాంగ్రెస్ విడుదల చేసింది. సెకండ్ లిస్టులో 43 మంది అభ్యర్థులతో కూడిన జాబితాను ప్రకటించింది. తెలుగు రాష్ట్రాల్లో అభ్యర్థులను మాత్రం ప్రకటించలేదు. తొలి జాబితాలో తెలంగాణ నుంచి నలుగురు అభ్యర్థులనే ప్రకటించింది. ఈసారి మాత్రం రెండు రాష్ట్రాల ప్రస్తావన లేదు. ఇక మధ్యప్రదేశ్‌లో కమల్‌నాథ్‌కు కంచుకోట అయిన చింద్వారా నుంచి ఆయన కుమారుడు నకుల్‌నాథ్ పేరును ప్రకటించారు. కమల్‌నాథ్ కుమారుడికి వేరే స్థానం ప్రకటిస్తారని తొలుత వార్తలు వినిపించాయి. దీంతో సోమవారం కమల్‌నాథ్ ప్రెస్‌మీట్ పెట్టి

-మిగతా 2 లో

## కాంగ్రెస్ పాలనలో కరెంట్ ఏదీ

-గులాబీ జెండానే తెలంగాణకు అండ
-బిఆర్ఎస్ గెలిస్తేనే తెలంగాణకు భవిష్యత్
-కరీంనగర్ కదనభేరి సభలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్



తరంగాలు-కరీంనగర్,

రెప్పపాటు కరెంట్ పోకుండా కరెంట్ ఇచ్చిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వం ఘనతేనని మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. రైతులను ఆదుకోవాలని రైతుబంధు ఇచ్చామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించాలని, గులాబీ జెండా మాత్రమే తెలంగాణకు అండగా ఉంటుందన్నారు. కరీంనగర్ కదనభేరిలో బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఘాటు విమర్శలు చేశారు. గులాబీ జెండా ఎగిరితేనే కాంగ్రెస్‌పై యుద్ధం చేయగలుగుతామని అన్నారు. లేకుంటే వారి గ్యారెంటీలను పట్టించుకోరని అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి ఆరు గ్యారంటీలు, కరెంటు మాయమైంది.. నీళ్ళెందుకు మాయమైతున్నయ్ అంటే.. ఆయన నేను పండవొట్టి తొక్కుత.. పేగులు మెడల వేసుకుంట.. పెండ మోకానికి రాసుకుంట.. చీరుత.. సంపుత.. -మిగతా 6 లో

## అవినీతి రహిత భారత్ నిర్మాణమే బీజేపీ లక్ష్యం

- పదేళ్ల మోడీ విజయాలు ఇంటింటికీ చేరాలి
- తెలంగాణలో 12 ఎంపి సీట్లు గెలుపు లక్ష్యం కావాలి
- మూడోసారి మోడీ ప్రధానికావాలన్నదే ప్రజలఆకాంక్ష
- కాంగ్రెస్, బిఆర్ఎస, ఎఐఎం మూడూ ఒక్కటే
- బిఆర్ఎస్ పదేళ్లపాటు అవినీతితో తెలంగాణను దోచుకుంది
- బూత్‌లెవల్ కార్యాకర్తల భేటీలో అమిత్ షాపిలుపు



తరంగాలు-హైదరాబాద్,

ప్రధాని మోదీ గత పదేళ్లలో సాధించిన విజయాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్టీ సోషల్ మీడియా వాలంటీర్లకు పిలుపు ఇచ్చారు. వాస్తవాలు వివరించేందుకు సోషల్ మీడియా వాలంటీర్లు కూడా బాధ్యతగా తీసుకోవాలని అమిత్ షా నిర్దేశించారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ బీజేపీదే అధికారమని అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 12 కంటే ఎక్కువ సీట్లు దక్కించుకుంటామని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. మూడోసారి నరేంద్ర మోదీని ప్రధాన మంత్రిగా చూడాలని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. హైదరాబాద్‌లో బీజేపీ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్‌ల సమావేశంలో అమిత్ షా మాట్లాడారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన భాజపా బూత్ స్థాయి అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనంలో-మిగతా 2 లో

## బిజెపి గొంతులో పచ్చివెలక్కాయ ?

ఎన్నికల బాండ్ల వ్యవహారంలో సుప్రీం ధర్మాసనం ఇచ్చిన ఆదేశాలు రాజకీయ పార్టీల గొంతులో పచ్చివెలక్కాయ పడ్డట్లు అయ్యింది. వివరాలు వెల్లడించాలని ఎస్‌బిఐని ఆదేశించిన నేపథ్యంలో ఇప్పుడు ఏం జరుగుతుందో అని దేశమంతా ఆసక్తిగా చూస్తోంది. రాజకీయ పార్టీలకు ఎన్నికల బాండ్ల రూపంలో గుప్తనిధులను సమకూర్చిపెట్టే విధానానికి ఏకైక వ్యవహర్తగా, కర్తగా ఉన్న స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సోమవారం సుప్రీంకోర్టుకు పెద్ద షాక్ ఇచ్చింది. ఎన్నికల బాండ్ల వివరాలను ఎన్నికల సంఘానికి అంద -మిగతా 2 లో

## యాదాద్రిలో ఎలాంటి అవమానం లేదు

●కావాలనే కొందరు రాజకీయం చేస్తున్నారు●డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క స్పష్టీకరణ

తరంగాలు-హైదరాబాద్,



యాదాద్రి ఆలయంలో తాను కావాలనే చిన్నపీట మీద కూర్చున్నానని, దాన్ని సామాజిక మాధ్యమాల్లో అర్థంపర్థం లేకుండా ట్రోల్ చేస్తున్నారని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాజకీయ లబ్దిపొందం ఎలా అన్నది వారి లక్ష్యం అన్నారు. ఇందులో తనకెలాంటి అవమానం జరగేలదన్నారు. బంజారాహిల్స్‌లో నిర్వహించిన సింగరేణి అతిథిగృహ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాదాద్రి ఘటనపై వివరణ ఇచ్చారు. 'మా ప్రభుత్వం వచ్చాక మేనిఫెస్టోలో -మిగతా 2 లో

## పకడ్బందీగా పదోతరగతి పరీక్షలు



-లీకేజీలకు ఆస్కారం లేకుండా కఠిన చర్యలు
-అధికారులకు సిఎం స్పష్టమైన ఆదేశాలు
-నో సెల్‌ఫోన్ జోన్‌గా పరీక్షా కేంద్రాలు
-చర్యలకు ఉపక్రమించిన అధికారులు

తరంగాలు-హైదరాబాద్,

పదో తరగతి పరీక్షల నిర్వహణ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి సీరియస్‌గా ఉన్నారు. గతంలో అక్రమాలు జరిగిన నేపథ్యంలో పక్కాగా పరీక్షల నొఇర్వహణకు ఆదేశాలు ఇచ్చారు. ఈ క్రమంలోనే ఈసారి కఠిన ఆంక్షలతో పదో తరగతి పరీక్షలను నిర్వహించనున్నారు పరీక్షా కేంద్రాలవద్ద నో సెల్ ఫోన్ జోన్స్ ను ఏర్పాటు చేశారు. పరీక్ష జరిగేంత వరకూ -మిగతా 6 లో

తరంగాలు జాతీయ దిన పత్రిక
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# దేశవ్యాప్తంగా మరో 10 వందే భారత్ రైళ్లు

(మొదటి తరువాయి)

మోదీ జెండా ఊపి ప్రారంభించారు. పలు రైల్వే ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేసిన అనంతరం మోదీ మాట్లాడుతూ కాంగ్రెస్‌పై మరోసారి విమర్శలు చేశారు. స్వాతంత్ర్యానంతరం వచ్చిన ప్రభుత్వాలు రాజకీయ స్వార్థానికి ప్రాధాన్యం ఇచ్చాయని దేశాభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. అందుకు భారతీయ రైల్వే వ్యవస్థే ఉదాహరణగా చెప్పుకొచ్చారు. దానికి భిన్నంగా పాలన చేస్తున్నట్లు వివరించారు. పలు రైల్వే ప్రాజెక్టు, వందేభారత్ ట్రైన్స్ నేటి యువత ఉజ్వల భవిష్యత్తుకు భరోసా అని ప్రధానమంత్రి మోదీ అన్నారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి పని రైల్వేను ప్రభుత్వ బడ్జెట్‌లో చేర్చడం. దీని వల్ల ఇప్పుడు ప్రభుత్వ నిధులు రైల్వే అభివృద్ధికి వినియోగిస్తున్నామన్నారు. 10 కొత్త రైళ్లలో రెండు విశాఖపట్నం నుంచి ప్రారంభమవుతున్నాయి. దీంతో ఏపీ నుంచి వడిచే వందేభారత్ రైళ్లు మూడుకు చేరుకుంది. కొత్త రైళ్లు పూరీ-విశాఖ, సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య నడుస్తున్నాయి. ఈ సందర్భంగా డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ మాట్లాడుతూ 'విశాఖపట్నం మీదుగా రెండు రైళ్లు నడుస్తున్నాయి. ఒకటి పూరీ-విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్, మరొకటి సికింద్రాబాద్-విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్. పూరీ-విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఉదయం 9 గంటలకు ప్రారంభమైంది.' విశాఖపట్నం స్టేషన్‌లో ఏర్పాటు చేసిన రెండు కొత్త రైళ్లను ప్రధానమంత్రి వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించారు. దీంతోపాటు వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్ పేరుతో ఏర్పాటు చేసిన స్టాల్స్ సహా అనేక ఇతర ప్రాజెక్టులను కూడా ప్రధానమంత్రి జాతికి అంకితం చేశారు. 2010లో ఢిల్లీ నుంచి వారణాసి వరకు మొదటి వందే భారత్ రైలును ప్రధాని ప్రారంభించారు. ప్రస్తుతం భారతీయ రైల్వే నెట్‌వర్క్‌లో మొత్తం 41 రైళ్లు వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. హైదరాబాద్‌లో జరిగిన వర్చువల్ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రెండో జాబితా విడుదల

(మొదటి తరువాయి)

క్లారిటీ ఇచ్చారు. మొత్తానికి కమల్‌నాథ్ కుమారుడికి సీటు ప్రకటించడంతో వదంతులకు ఫుల్ స్టాప్ పడింది. మొత్తం ఐదు రాష్ట్రాలకు సంబంధించి 43 మంది అభ్యర్థులను కాంగ్రెస్ ప్రకటించింది. అసోం, గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరాఖండ్ అభ్యర్థులను వెల్లడించింది. తొలి జాబితాలో 39 మందిని ప్రకటించగా.. సెకండ్ లిస్టులో మాత్రం 43 మందిని ప్రకటించింది. 43 మందిలో జనరల్ కేటగిరీకి చెందినవారు 10 మంది కాగా.. 13 మంది ఓబీసీలు, 10 మంది ఎస్సీ, 9 మంది ఎస్టీ, ఒకరు ముస్లిం మైనారిటీకి చెందినవారని కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. అసోంలోని జోర్హాట్ నుంచి కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ పోటీ చేయనున్నారు. నకుల్ నాథ్ మధ్యప్రదేశ్‌లోని చింద్వారా నుంచి పోటీ చేయనున్నారు. రాహుల్ కస్వా రాజస్థాన్‌లోని చురు నుంచి, వైభవ్ గెహ్లాట్ రాజస్థాన్‌లోని జలోర్ నుంచి పోటీ చేయనున్నారు. మధ్యప్రదేశ్‌లోని భింద్ నుంచి ఫూల్‌సింగ్ బరయ్య పోటీ చేయనున్నారు. ఇక బీజేపీ సెకండ్ లిస్టు కూడా ఈ రాత్రికి విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. సోమవారం ప్రధాని మోడీ సమక్షంలో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు పూర్తయింది. రెండో జాబితాలో 100 మందికి పైగా అభ్యర్థులను ప్రకటించే ఛాన్సుంది. ఈ జాబితాలో పలువురు కీలక నేతలు ఉన్నట్లు సమాచారం.

# యాదాద్రిలో ఎలాంటి అవమానం లేదు


(మొదటి తరువాయి)

ఇచ్చిన హామీల్లో భాగంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయవంతం కావాలని కోరుకుంటూ యాదగిరిగుట్టలో శ్రీలక్ష్మి నరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశాం. దీనిలో భాగంగా కావాలనే చిన్నపీట మీద కూర్చున్నా. ఉపముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని శాసిస్తున్నా. మూడు శాఖలతో ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్నా. ఆత్మగౌరవంతో జీవించే మనిషిని. నన్ను ఎవరూ అవమానించలేదు. అందరూ దీన్ని అర్థం చేసుకోవాలని కోరుతున్నా. సింగరేణి సంస్థను మరింత అభివృద్ధి చేస్తాం. ఈ సంస్థ ఆదాయాన్ని కార్మికులకు, రాష్ట్ర ప్రజలకే చెందేలా చూస్తాం'అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా 30 చోట్ల ఎన్ఐఏ సోదాలు..

తరంగాలు-న్యూఢిల్లీ,

దేశవ్యాప్తంగా ఎన్ఐఏ అధికారులు దాదాపు 30కి పైగా చోట్ల సోదాలు నిర్వహిస్తున్నారు. పంజాబ్, హర్యానా, రాజస్థాన్, చండీఘడ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని 30 చోట్ల జాతీయ దర్యాప్తు సంస్థ చేస్తుంది. ఉగ్రవాదుల, గ్యాంగ్ స్టర్లతో లింకున్న కేసులో దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఇవాళ తెల్లవారుజాము నుంచే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆయా రాష్ట్రాలకు చెందిన పోలీసు బృందాలు ఈ భారీ ఆపరేషన్‌లో భాగం అయ్యాయి. ఉగ్రవాదం కేసు విచారణలో భాగంగా అనుమానిత నివాసాల్లో ఎన్ఐఏ అధికారులు సోదాలు చేస్తున్నట్లు తెలుస్తుంది.కాగా, జనవరి ఆరో తేదీన ఉగ్రవాదం, గ్యాంగ్ స్టర్, డ్రగ్ స్మగ్లింగ్ కు చెందిన భారీ కుట్రను ఎన్ఐఏ అధికారులు భగ్నం చేశారు. గ్యాంగ్ స్టర్ లారెన్స్ బిష్ణోయ్ కు చెందిన నాలుగు ప్రాపర్టీలను అధికారులు సీజ్ చేశారు. 1967 నాటి యూఏపీఏ చట్టం కింద ఆ ఆస్తుల్ని ఎన్ఐఏ జప్తు చేసింది. అక్రమంగా వస్తున్న నిధుల్ని ఉగ్రవాద కార్యకలాపాలకు వినియోగిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.




# కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

(మొదటి తరువాయి)



వెంటనే ఆ పథకాన్ని రూ.10లక్షలకు పెంచాం. కేసీఆర్, మోదీ కలిసి రూ.400 ఉన్న గ్యాస్ సిలెండర్‌ను రూ.1200 చేశారు. మహిళలకు భారం కావొద్దని మళ్లీ రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తానని కేసీఆర్ పదేళ్లు డబ్బా కొట్టారు. పదేళ్లలో ఎంతమందికి ఇచ్చారో చెప్పాలి. మహిళా సంఘాల కోసం ప్రత్యేకంగా 100 మార్కెట్లు నిర్మించి, వారి ఉత్పత్తుల విక్రయం కోసం స్టాళ్లు ఏర్పాటు చేయిస్తాం అన్నారు. సీఎం కుర్చీలో పాలమూరు బిడ్డ కూర్చుంటే కొందరికి కడుపు మండుతోంది. మహిళలు గెలిపించిన ప్రభుత్వాన్ని కూలగొట్టాలని కేసీఆర్, మోదీ కలిసి కుట్రలు చేస్తున్నారు. రైతుల పంటలు కొనని మోదీకి ఎందుకు ఓటు వేయాలి. ఏటా రెండు కోట్ల మందికి ఉద్యోగాలు ఇస్తామని మోదీ అన్నారు. ఈ పదేళ్లలో 20 కోట్ల మందికి ఉద్యోగాలు ఇచ్చారా? తెలంగాణ ఏర్పాటును ఆయన ఎన్నోసార్లు అవమానించారు. సోనియాగాంధీ పార్లమెంట్ తలుపులు మూసివేసి తెలంగాణ ఇచ్చారని విమర్శించారు. రాష్ట్ర ప్రజల చిరకాల కోరిక నెరవేరాలని తలుపులు మూసి బిల్లు పాస్ చేయించారని సీఎం వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 6 గ్యారెంటీలను అమల్లోకి తీసుకు వస్తున్నదని, రేవంత్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని అన్నారు. మహిళలు అన్నిరంగాల్లో నిలదొక్కుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాటుపడుతున్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి చేయూత ఇస్తున్నారు. ఇందులో భాగంగా 'మహాలక్ష్మి స్వశక్తి' మహిళా కార్యక్రమాన్ని రేవంత్‌రెడ్డి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం నాడు ప్రారంభించారు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలను సీఎం ప్రకటించారు. మహిళలు ఉత్పత్తి చేసే ప్రతి వస్తువును అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ కల్పించేందుకు మహాలక్ష్మి గ్రూప్ స్టాల్స్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నెలరోజుల్లో శిల్పారామం పక్కన ఈ స్టాల్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అంటేనే మహిళా శక్తి అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహిళల ఆశీర్వాదంతోనే అధికారంలోకి వచ్చామన్నారు. మహిళల అభివృద్ధికి అనేక పథకాలు చేపడుతున్నామన్నారు. గత ప్రభుత్వం హయాంలో మహిళలు కన్నీళ్లు పెట్టుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలను మహాలక్ష్ములను చేస్తామన్నారు. సోనియా మాటయిస్తే వెనక్కి వెళ్లరు.. మా నాయకురాలు సోనియా అనిగర్వంగా చెప్పుకుంటామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. సోనియా ఇచ్చిన మాట ప్రకారం.. రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణంతో జర్నీ ప్రారంభించామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇండ్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇండ్లు కట్టిస్తామన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం వద్దని బీఆర్ఎస్ అడ్డుకుంటుందన్నారు. 90 రోజుల్లో 25కోట్లమంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారన్నారు. మహిళా శక్తి సహకారంతో కేసీఆర్ ను బండకేసీ కొట్టి 100 మీటర్ల గోతిలో పాతిపెట్టి అధికారంలోకి వచ్చామన్నారు. అడ్డొస్తే బీఆర్ ఎస్ పైకి ప్రగతి రథాలు ఎక్కిస్తామన్నారు. కార్యక్రమంలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్, శ్రీదర్ బాబు, పొన్నం తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత భారత్ నిర్మాణమే బీజేపీ లక్ష్యం

(మొదటి తరువాయి)

ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సోషల్ మీడియా ద్వారా ప్రతి ఇంటికీ బీజేపీని తీసుకెళ్లాలని సూచించారు. దేశంలో 400 ఎంపీ సీట్లు గెలవడమే బీజేపీ లక్ష్యం అని అన్నారు. ఏప్రిల్, మేలో జరిగే ఎన్నికలతో మళ్లీ అధికారంలోకి బీజేపీ వస్తుందని అన్నారు. తెలంగాణలో బీజేపీ 12 ఎంపీ సీట్లు గెలవాలని ఆకాంక్షించారు. అవినీతి రహిత భారత్ నిర్మాణమే బీజేపీ లక్ష్యం అని.. కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ మూడూ అవినీతి పార్టీలే అని విమర్శించారు. ఉరి ఘటన జరిగిన 10 రోజుల తర్వాత ఏం జరిగిందో గుర్తు చేసుకోవాలని.. పాకిస్థాన్ పై తమ ప్రభుత్వం సర్జికల్ స్ట్రైక్ చేసి తీవ్రవాదులను మట్టుపెట్టామని అన్నారు. ముష్కరుల ఆగడాలు సహించేందుకు ఇది మన్మోహన్ సింగ్ ప్రభుత్వం కాదని గుర్తు చేశారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత రాహుల్ గాంధీ ఇటలీకి వెకేషన్ కి వెళ్తారని ఎద్దేవా చేశారు. గత పదేళ్లలో తెలంగాణకు రూ.రెండున్నర లక్షల కోట్ల రూపాయిలు కేంద్ర ప్రభుత్వమే సాయం చేసిందని అన్నారు. పాకిస్తాన్ నుంచి చొరబాట్లను తిప్పికొట్టామని.. పాకిస్థాన్ పై సర్జికల్ స్ట్రయిక్ చేసి ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశామని అన్నారు. ఉగ్రవాదాన్ని, నక్సలిజాన్ని మోదీ అంతం చేశారని గుర్తు చేశారు. 2047 నాటికి విశ్వగురుగా భారత్ అవుతుందని అమిత్ షా చెప్పుకొచ్చారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల కోసం మూడు పార్టీలు బీఆర్ఎస్ - కాంగ్రెస్ - ఎంఐఎం కలిసి పని చేస్తున్నాయని అన్నారు. ఆ మూడు అవినీతి పార్టీలే అని.. మోదీని ఓడించడమే ఆ పార్టీల ఏకైక లక్ష్యం అని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ కుటుంబ పార్టీలు అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు మజ్లిస్ చేతిలో కీలు బొమ్మలు అని అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ అవినీతి జాబితా పంపిస్తానని అమిత్ షా అన్నారు. వాటికి కాంగ్రెస్ నేతలు జవాబు చెప్పాకే తమపై విమర్శలు చేయాలని అన్నారు. తెలంగాణ ప్రజల ఉత్సాహం చూస్తుంటే మోదీ మూడోసారి ప్రధాని కావడం



ఖాయమని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. మోదీని మూడోసారి ప్రధానిగా చేద్దామా. 400 ఎంపీ సీట్లను ఆయనకు కానుకగా ఇద్దామా.. అంటూ పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచారు. ప్రస్తుతం దేశంలో ఎక్కడికి వెళ్లినా మోదీ నామస్మరణెళి. మజ్లిస్ అజెండాతోనే కాంగ్రెస్, భారాస పనిచేస్తాయి. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మజ్లిస్ భయపడుతోంది. కాంగ్రెస్, భారాస, మజ్లిస్.. మూడూ వారసత్వ పార్టీలే. అవి కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలే చేస్తాయి. ఓబీసీల గురించి ఆ మూడు పార్టీలు ఎప్పుడైనా ఆలోచించాయా? కేవలం వారసుల సంక్షేమం గురించి మాత్రమే ఆలోచిస్తాయి. కాంగ్రెస్ పాలన అంతా కుంభకోణాల మయం. తెలంగాణ ప్రజలు భాజపాకు 12 ఎంపీ సీట్లు తగ్గకుండా ఇవ్వాలి. మోదీ ప్రభుత్వం రైతుల ఖాతాల్లో ఏడాదికి రూ.6వేల చొప్పున వేస్తూ.. అండగా ఉంటోంది. వచ్చే ఐదేళ్లలో దేశమంతటా.. ప్రతి ఇంటికి నల్లా ద్వారా మంచినీరు ఇస్తాం. ఇప్పటికే 14 కోట్ల ఇళ్లకు మంచినీటి నల్లా కనెక్షన్లు ఇచ్చాం. పదేళ్ల యూపీఏ పాలనలో తెలంగాణకు రూ.1.17లక్షల కోట్లు మాత్రమే వచ్చాయి. మోదీ పాలనలో ఇప్పటికే రాష్ట్రానికి రూ.5లక్షల కోట్లు వచ్చాయి. భాజపా ఎప్పుడూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేయదని వివరించారు. బీఆర్ఎస్ సర్కార్ తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లు దోచుకుందన్నారు. కవిత లిక్కర్ స్కాం, మియాపూర్ భూ కుంభకోసంణ బీఆర్ఎస్ పాపమే అన్నారు. పదేళ్ల పాలనలో మోదీ సర్కార్ పై ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేదన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ విఫలం అయ్యాయ న్నారు. రెండు పార్టీలు ప్రజలను మోసం చేస్తుంటే.. మోదీ మాత్రం దేశంకోసం పోరాడుతున్నారని అన్నారు. మోదీ సర్కార్ పేదల పక్షపాతి అన్నారు హోంమంత్రి అమిత్ షా. ట్రిపుల్ తలాక్ చట్టంతో ముస్లిం మహిళకు న్యాయం చేశామన్నారు. బీఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్ కుటుంబ పార్టీలన్న ఆయన.. తెలంగాణ అభివృద్ది బీజేపీ సాధ్యమన్నారు. తెలంగాణలో నిజాం ఆనవాళ్లు లేకుండా చేస్తామని చెప్పారు. ప్రధాని మోదీ మూడోసారి ప్రధాని కావడం ఖామన్నారు. కాంగ్రెస్ చరిత్ర చూస్తే అన్ని స్కాములే.. దేశంల 12 లక్షల కోట్ల అవినీతికి కాంగ్రెస్ హయాంలో జరిగిందన్నారు. కాంగ్రెస్ సర్కారు హయాంలో నిత్యం బాంబు పేలుళ్లు జరిగేవన్నారు హోంమంత్రి అమిత్ షా. మోదీ నేతృత్వంలోనే దేశం ఎంతో అభివృద్ధి చెందింది. రాష్ట్ర అభివృద్ధికి మోదీ నిధులు కేటాయించారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణను దోచుకున్నది. కేసీఆర్ నియంతృత్వ పాలనతో రాష్ట్రాన్నిఎదగనివ్వలేదు. రాహుల్ గాంధీ, పార్లమెంట్ ఎన్నికల కోసం కాంగ్రెస్ నేతలు తెలంగాణలోని బిల్డర్లు, కాంట్రాక్టర్లు, వ్యాపారుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఆయన అనుచరలుఉ ఇక్కడ వసూళ్లకు దిగుతున్నారని అన్నారు. కాంగ్రెస్ వసూళ్ల పార్టీ అన్నారు. శ్రీరాముడి వారసుడే మా ప్రధాని అభ్యర్థి. కాంగ్రెస్ పార్టీ ప్రధాని అభ్యర్థి ఎవరో ఇప్పటికీ చెప్పలేని పరిస్థితి అని బండి సంజయ్ అన్నారు. వంద రోజులు దాటిన తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి చుక్కలు కనిపిస్తాయి. ఆరు గ్యారంటీలు అమలు చేయాలంటే రూ.5లక్షల కోట్ల బడ్జెట్ కావాలి. రేషన్‌కార్డు నిబంధన పెట్టి లబ్ధిదారులకు కోత పెడుతున్నారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ గురించి కాంగ్రెస్ నేతలు మాట్లాడటం లేదు. నిరంతరం ప్రజాసమస్యలపై పోరాడి జైలుకు వెళ్లింది భాజపా కార్యకర్తలు. మా శ్రేణులు ఎప్పుడూ కుటుంబాల గురించి ఆలోచించలేదని బండి సంజయ్ అన్నారు.

# బిజెపి గొంతులో పచ్చివెలక్కాయ ?

(మొదటి తరువాయి)

లేదని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఇది ఓరకంగా ప్రజాస్వామ్యంలో ఓ గట్టి నిర్ణయంగా చూడాలి. రాజకీయ పార్టీలు వివిధ వ్యాపారాఉల, వాణిజ్య వర్గాల నుంచి డబ్బులు పోగేసుకుని ఎన్నికల్లో కర్చు పెట్టి అధికారంలోకి రాగానే ఇష్టారీతిన వ్యవహరిస్తున్నాయి. రాజ్యాంగవ్యతిరేకం అంటూ ఫిబ్రవరి 14న ఆ విధానాన్ని కొట్టివేసి, వాటి అమ్మకాలను నిలిపివేసిన సుప్రీం కోర్టు, గత నాలుగేళ్ళలో అమ్మినబాండ్లు, వాటిని కొన్నవారి సమస్త సమాచారాన్ని ఎన్నికల సంఘానికి మార్చి 6వ తేదీలోగా బ్యాంక్ అందించాలనీ, ఈసీ ఆ వివరాలను మార్చి 13లోగా బహిర్గతపరచాలనీ ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ తీర్పు వెలువడిన మూడు వారాలకు, గడువుకు కేవలం రెండు రోజుల ముందు, ఈ పక్రియ అత్యంత సంక్లిష్ట మైనదనీ జూన్ 30 వరకూ గడువు పెంచాలనీ సుప్రీంకోర్టుకు ఎస్‌బీఐ విన్నవించుకుంది. సార్వత్రిక ఎన్నికల్లోగా ఈ బాండ్ల సంగతి తేల్చి, గోప్యతను ఛేదించి, సమస్త వివరాలను ప్రజలకు అందించాలని సుప్రీంకోర్టు సంకల్పిస్తే, ఎస్‌బీఐ ఇప్పుడు ఆ సదాశయాన్ని వమ్ముచేయడానికి ప్రయత్నిస్తున్నది. కోర్టు ఆదేశాలకు కట్టుబడి ఉన్నానని అంటూనే ఎన్నికలు ముగిసేవరకూ రహస్యాన్ని దాచాలనుకుంటోంది. ఈ క్రమంలో ఇక లాభం లేదనుకున్న సుప్రీం వెంటనే వివరాలు సమర్పించాలని, గోప్యతకు ఆస్కారం లేదని కఠినంగానే ఆదేశించింది. వివరాలు వెల్లడించడానికి గడువు ఇవ్వాల్సిన అవసరమేముందని సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ అన్నారు. సుప్రీం తీర్పును వమ్ము చేయకండి, అడ్డదారులు తొక్కకండి అని విపక్షపార్టీ నేతలతో సహా న్యాయకోవిదులు, మేధావులు అప్పట్లోనే ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. మోదీ ప్రభుత్వం ఆర్డినెన్సుతో తీర్పును వమ్ముచేయ వచ్చునని కొందరు అనుమానించారు. ఇప్పుడు బ్యాంకును అడ్డుపెట్టుకొని మోదీ ప్రభుత్వం కొత్త కుట్రలకు తెరదీసిందన్న విమర్శలు బలంగా వినిపిం చాయి. ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమైనదని, ఏకపక్షంగా వుందని పేర్కొంటూ భారత అత్యున్నత న్యాయస్థానం ఆ పథకాన్ని రద్దు చేసింది. రాజకీయ అవినీతిని చట్టబద్ధం చేసేందుకే బిజెపి ఈ ఎన్నికల బాండ్ల పథకాన్ని రూపొందించిన వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకుంటే ఈ తీర్పు మోడీ ప్రభుత్వానికి రుచించదు. తీర్పు అమలును దెబ్బ తీసేందుకు ఎస్‌బిఐ ద్వారా ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్న విమర్శలు ఉన్నాయి. 2019 ఏప్రిల్ నుండి కొనుగోలు చేసిన ఎన్నికల బాండ్ల వివరాలన్నింటినీ తప్పనిసరిగా బహిర్గతం చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. తాజా తీర్పు మేరకు ఈ నెల 15 కల్లా వెబ్‌సైట్లో పొందు పర్చాల్సి ఉంటుంది. బాండ్లను కొనుగోలు చేసిన వివరాలు, కొనుగోలు చేసిన వ్యక్తి పేరు, బాండ్ల విలువ వంటి వివరాలను అందచేయాలని కోరింది. ఆ వివరాలన్నింటినీ మార్చి 12కల్లా ఎన్నికల కమిషన్‌కు వెల్లడించాలని కోరింది. అయితే ఈ ఎన్నికల బాండ్ల లావాదేవీలకు సంబంధించిన వివరాలను వెల్లడించ డానికి మరికొంత సమయం కావాలంటూ ఎస్‌బిఐ మార్చి 4వ తేదీన సుప్రీంను ఆశ్రయించింది.

## ట్రై సైకిల్ పంపిణీ



తరంగాలు/వెంకటాపురం:- మండలంలోని కోయిల శివ మరియు శైలజ ల కుమారుడు అఖిల్ చిన్నతనం నుంచి నడవలేక బాధపడుతున్న విషయం చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా తెలుసుకున్న జడ్పిటిసి పాయం రమణ వెంకటాపురంలోని ఐసిడిఎస్ ఆఫీస్ కి ట్రై సైకిల్ తెప్పించడం జరిగింది. ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ అధికారి సిడిపిఓ శిరీష ద్వారా జడ్పిటిసి ఆధ్వర్యంలో వెంకటాపురం మరియు వాజేడు మండలాల ట్రై సైకిల్ పంపిణీ చేయడం జరిగింది మిగిలినవి వాజేడు మండలంలోని అర్హులకు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమా దేవి,జడ్పిటిసి పాయం రమణ, చేయూత ఫౌండేషన్ అద్యక్షుడు చిడెం. సాయి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ అసత్య ప్రచారాలు మానుకోండి

-ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి...





తరంగాలు / పాలకుర్తి:
పాలకుర్తి మండల కేంద్రంలోని మిషన్ భగీరథ గెస్ట్ హౌస్ లో రైతులకి ధర్మ సాగర్ రిజర్వాయర్ నుండి నీళ్ల విడుదల పై ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన సభ్యులు యశస్విని ఝాన్సి రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ధర్మసాగర్ రిజర్వాయర్ నుండి నీళ్ల విడుదల అయ్యాయి. కండ్లు తెరిచి చూస్తే కనపడుతాయి అసత్య ప్రచారాలు మానుకోండి ప్రజలు తిరస్కరించినా మీ తీరు మారట్లేదు. బుధవారం ఉదయం వరకు నీళ్లు అందిస్తాం, రైతులేవరు ఆందోళన చెందోద్దు సాగు నీరు అందించే బాధ్యత మాది, ప్రతిపక్షాల మాటలు నమ్మకండి, బుధవారం ఉదయం వరకు కచ్చితంగా నీరు అందుతుందని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి అన్నారు.మాజీ మంత్రి ఎర్రబెల్లి నీళ్లు వచ్చే విషయం తెలుసుకొని కావాలని ఫోన్ లో పోజులు కొడుతున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి పది సంవత్సరాలు అధికారం ఉన్నప్పుడు రైతుల మీద గతంలో లేని ప్రేమ ఇప్పుడే గుర్తొచ్చిందా అని వాక్యానించారు. ప్రజల కోసం పని చేసే కాంగ్రెస్ ప్రభుత్వం పై ధర్నాలు, రాస్తారోకోలు చేసి బిఆర్ఎస్ పార్టీ వాళ్లు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. మా ప్రభుత్వం ప్రజలకోసం ఎన్నుకోబడిన ప్రభుత్వం, కంకణం కట్టుకొని బదనాం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. అనంతరం అధికారులతో రివ్యూ నిర్వహించి సాగు నీటిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు . రైతులు ఎవరు ఇబ్బందులకు గురికాకూడదని, అధికారులు అప్రమతంగా ఉండాలని అన్నారు.

# మా భూములు లాక్కుంటే ఉద్యమ బాట పడతాం

-కోమరంభీ వాసులు
-కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి...జి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర .



తరంగాలు/వెంకటాపురం :-
ఆదివాసీలు జల్,జంగిల్, జమీన్ నినాదంతో పోరాటం చేసి, ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న అటవీ హక్కుల చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు అధికారులు కుట్ర చేయడం శోచనీయం.బెస్తగూడెం పరిధిలో,కొమరం భీం కాలనీ ఆదివాసీ పోడు రైతుల సాగును అధికారులు పలుమార్లు అడ్డుకోవడంతో మంగళవారం నాడు గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర క్షేత్రస్థాయిలో సందర్శించారు.అనంతరం కొమరం భీం కాలనీ ఆదివాసీ పోడు రైతులతో మాట్లాడుతూ, తెలంగాణ గత ప్రభుత్వం ఆదివాసీల కు పోడు హక్కు పత్రాలు పూర్తి స్థాయిలో అందరికీ అందేలా చర్యలు తీసుకుంటామని మభ్యపెట్టి రెండుసార్లు అధికారంలోకి వచ్చిందని మరల మూడోసారి అధికారంలోకి వచ్చే ప్రయత్నాలు చేసిన ఆ ప్రయత్నాలను ఆదివాసి పోడు రైతులు తిప్పి కొట్టారని తెలియజేశారు.ఆదివాసీల ను అక్రమార్కులు ,అడవి విధ్వంస కారకులు అని అధికారులు చిత్రీకరించడం సరికాదని ఆయన అన్నారు.ఆదివాసీల హక్కులను అడ్డుకునే అధికారం అధికారులకు లేదన్నారు.వెంకటాపురం ఆదివాసీలు ఎన్నో ఏళ్లుగా పోడు సాగు చేసుకుంటున్న భూములను, అటవీ భూములు అని ఆదివాసీలను భయపెట్టించి ,ఇదే భూమిపై గిరిజనేతరుల పెత్తనం ఏమిటని,ఆదివాసీ మహిళా అనుషిత వ్యాఖ్యలు చేయడం ధాడులకి పాల్పడం ఏమిటని ప్రశ్నించారు.గతంలో ఆదివాసీ మహిళలపై బెస్తగూడెం గ్రామానికి చెందిన గిరిజనేతరులు దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోకుండా అధికారులు నిమ్మకు నేరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. వెంకటాపురం పట్టణ ప్రాంతంలో అనేక ప్రభుత్వ భూములు గిరిజనేతరుల చేతిలోకి వెళ్తున్న వాటిపై చర్యలు తీసుకోరు కానీ ఆదివాసులు తమ కష్టంతో చెమటోడ్చి పోడుభూమిపై ఎందుకు ఇంత వివక్ష చూపుతున్నారని ఆయన అవేదన వ్యక్తం చేశారు.ఇప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ అదే హామీతో అధికారంలోకి వచ్చిందని ఆ హామీలను వెంటనే నెరవేర్చుకోవాలని అన్నారు.ఈ ప్రభుత్వానికి ఆదివాసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఆదివాసీలకు పోడు పట్టాలు ఇవ్వలని డిమాండ్ చేశారు. ఆదివాసులు అక్రమార్కులు కాదని 5 వ షెడ్యూల్డ్ భూభాగంలోకి వలస వచ్చిన గిరిజనేతరులు అసలైన అక్రమార్కులు అని ఆయన ప్రభుత్వానికి గుర్తు చేశారు. ప్రభుత్వ భూములను అక్రమంగా వన్.ఆఫ్ చట్ట విరుద్ధంగా సాగు చేసుకుంటున్న వలస గిరిజనేతరులు నిజమైన అక్రమార్కులు అన్నారు. ఆదివాసీల హక్కులను కాలరాస్తున్న గిరిజనేతరుల కబ్జాలో వందలాది ఎకరాలు భూమి మూలుగు తోందన్నారు.భూములు అక్రమంగా సాగు చేసుకుంటున్న గిరిజనేతరుల పైన ఎటువంటి కేసులు ఎందుకు పెట్టడం లేదన్నారు. మా భూముల ను లాక్కోవలని చూస్తే అధికారుల పైన ఉద్యమిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లాప్రధాన కార్యదర్శి కణితి వెంకటకృష్ణ,జిల్లా వర్కింగ్ పూనెం ప్రతాప్, కొమరం భీం కాలనీ ఆదివాసీలు పాల్గొన్నారు.

## ఎసిపి భుక్యా నందిరాం నాయక్ ను కలిసిన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు



తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:
వరంగల్ కమిషనరేట్ ఎసిపి భుక్యా నందిరాం నాయక్ ని మంగళవారం వరంగల్ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మాలోతు సాగర్, మహమ్మద్ బషీర్ అహ్మద్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అక్కినపల్లి యాదగిరి, సిఐటియు జిల్లా నాయకులు జి ఓదేలు, రత్నం,కృష్ణ, రఘుపతి,స్వప్న తదితరులు ఎసిపి ని మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం కొద్ది సేపు మాట్లాడారు వారికి పూల బోకే పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎసిపి నందిరామ్ నాయక్ మాట్లాడుతూ ప్రగతి వైపు ప్రతి అడుగులో, అట్టడుగు వర్గాల అవసరాలను అర్థం చేసుకోవడం మరియు పరిష్కరించడం కీలకం. తన అభ్యర్థిత్వం ఈ నమ్మకానికి ప్రతిబింబం,తన వృత్తి యొక్క పునాది వద్ద ప్రజలకు సేవ చేయాలనే అంకితభావం అని ఎసిపి అన్నారు.

## సీఎం మహిళా సదస్సుకు తరలి వెళ్లిన వర్ధన్నపేట మహిళలు



తరంగాలు/వర్ధన్నపేట:
తెలంగాణ ప్రభుత్వం సికింద్రాబాద్ పేరేడ్ గ్రౌండ్లో నిర్వహించ తలపెట్టిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ భారీ బహిరంగ సభకు మంగళవారం వర్ధన్నపేట మండలంలోని వివిధ గ్రామాల నుండి డిఆర్డిఏ-సెర్ప్ సహకారంతో గ్రామైక్య సంఘాల మహిళలు ఆర్టీసీ ప్రత్యేక బస్సుల్లో తరలి వెళ్లారు. ఈ బస్సులను వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ జెండా ఊపి ప్రారంభించారు. వర్ధన్నపేట బస్సుకు ఏపిఎం వేణు, ఇల్లంద బస్సుకు సిసి గోలి కొమురయ్య ఇన్చార్జులుగా వ్యవహరించారు. మహిళలకు రవాణాలో ఎలాంటి ఇబ్బందులు ముందస్తుగా ఆశ వర్కర్లను, పోలీస్ కానిస్టేబుల్ ను బస్సుకు ఒకరి చొప్పున ఏర్పాటు చేశారు. వర్ధన్నపేట బస్సులో వర్ధన్నపేట, బండౌతపురం, ల్యాబర్తి, కొత్తపెల్లి, దమ్మన్నపేట, ఇల్లంద బస్సులో నల్లబెల్లి, కట్రాల, చెన్నారం, ఉప్పరపల్లి, కడారిగూడెం గ్రామాల మహిళలు తరలి వెళ్లినట్లు బస్సు ఇన్చార్జిలు వేణు, కొమురయ్యలు తెలిపారు. సికింద్రాబాద్ సదస్సు కు తరలివెళ్ళిన వారిలో సీసీలు రమేష్, కొమురయ్య, వివో ఏలు తక్కలపల్లి శోభ, పద్మ,జ్యోతి, కవిత, బిర్రు దయాకర్ ,అనిత, మంజుల, స్రవంతి, రమ్య, సుజాత, శిరీష ,పిఆర్పీలు మహబూబా, కవిత, వివో ప్రతినిధులు భాను, పల్లవి, బొమ్మెర పుష్పమ్మ, చెంగల శ్రీలత ,తదితరులు ఉన్నారు.



# భారత రాజ్యాంగంపై మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

-ఎమ్మార్పీఎస్ దండోరా రాష్ట్ర అధికార ప్రతినిధి కొండ ఎల్లయ్య



తరంగాలు /డోర్నకల్
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్రాసిన భారత రాజ్యాంగం సామ్యవాద మరియు లౌకిక వాద మరియు ప్రజాస్వామ్య దేశంగా ప్రపంచ పటములోనే భారతదేశం ఎన్నో మన్నలు పొందుతుంది.

ఎమ్మార్పీఎస్ దండోరా రాష్ట్ర అధికార ప్రతినిధి కోంద్ర ఎల్లయ్య మాట్లాడుతూ. భారత రాజ్యాంగ మార్పుపై కర్ణాటక రాష్ట్రానికి చెందిన బిజెపి పార్టీ ఎంపీ కేంద్ర మాజీ మంత్రి అనంత కుమార్ హెగ్డే మరొక్కసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగంలో పొందుపరిచిన, లౌకిక పదాన్ని తొలగిస్తానని గతంలో చేసిన వ్యాఖ్యలను అనంత కుమార్ హెగ్డే హిందువులకు అనుకూలంగా దేశ రాజ్యాంగాన్ని మార్చేస్తానని, మాట్లాడడం విడ్డూరంగా ఉంది.ఇందుకోసం బిజెపి లోక్ సభలో మూడింట రెండో వంతు మెజార్టీ ఇవ్వాలని ఆయన ప్రజలను కోరడం విడ్డూరంగా ఉంది. లౌకిక తత్వం ఈ పదాన్ని1976 వ రాజ్యాంగ సవరణ ద్వారా భారత రాజ్యాంగంలోని అవతారికలో చేర్చడం జరిగింది. లౌకిక రాజ్యం అంటే ఒకానొక మతాన్ని రాజ్య మతంగా గుర్తించని రాజ్యం.ఇక్కడ అన్ని మతాలు సమానంగా ఆదరింపబడతాయి. మన దేశ జనాభాలో 75 కంటే ఎక్కువ శాతం హిందువులే,అయినప్పటికీ ఇండియా అన్ని మతాలను సమానంగా ఆదరిస్తుంది. హిందువులకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదు. ఒక పౌరుడు తన మత ప్రతిపాదికపై విచక్షణకు గురి కావడానికి రాజ్యాంగం అనుమతించదు. ఈ అంశం దృష్ట్యా భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ఉదాహరణంగా భావించవచ్చు.ఇట్టి వ్యాఖ్యలు చేసిన బిజెపి పార్టీ ఎంపీ మాజీ కేంద్రమంత్రి అనంత కుమార్ రాజ్యాంగంపై అవగాహన లేని వ్యాఖ్యలు చేసినందుకు క్షమాపణ చెప్పాలని దళిత సంఘాల నాయకులు ముక్తకంఠముతో ఖండించాలని డిమాండ్ చేస్తున్నాం...భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత భారత పౌరులపై ఆధారపడి ఉంది.మరియు మోడీ ఈ బీజేపీ ప్రభుత్వం జాతీయవాదం పేరుతో ముసుగులో భారత రాజ్యాంగంపై ముప్పేట దాడి జరిగే అవకాశం ఉంది. మిత్రులారా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం......ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు %జన%.రాధ, కుక్కల సుధా, కొమ్మరాజుల సంధ్య, మంకిడి జయ, గుళ్ల పద్మ,రమణ, కాగితాల జ్యోతి, సరోజన, అరుణ,దేవి ఉపేందర్, దేశబోయిన సతీష్, కుక్కల భాను, గుంజె లచ్చయ్య, దేరంగుల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా బండి మాధవరావు.



తరంగాలు /ఖమ్మం టౌన్ /
తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ పాత కమిటీని రద్దు చేస్తూ మంగళవారం నూతన జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ ను నియమిస్తూ అధికారికంగా ప్రకటించగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా ఖమ్మంకు చెందిన బండి మాధరావును నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పెట్టం నవీన్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి మాధవరావు మాట్లాడుతూ... తనపై అపార నమ్మకంతో ఎంతో ఉన్నతమైన బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ మన్నే సతీష్ కి, కోఆర్డినేటర్ పెట్టం నవీన్ కి, ఖమ్మం పార్లమెంట్ ఇన్ఛార్జ్ గీత ఐనాలకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కకి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, ఖమ్మం పార్లమెంట్ ఇంచార్జ్ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, ఖమ్మం జిల్లా డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ కి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ.జావేద్ కి, నాయకులందరికీ పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## సాంబారు గిన్నెలో పడిన బాలుడికి మెరుగైన చికిత్స అందించాలి

**-కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :
ప్రమాదవశాత్తు వేడి సాంబారు గిన్నెలో పడిపోయి తీవ్రంగా గాయపడిన పెరిక సింగారం గ్రామానికి చెందిన అడపాల మనోహర్ ను కాంగ్రెస్ జిల్లా నాయకులు పొ%శీ%గులేటి ప్రసాద్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఖమ్మంలోని ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో చికిత్స పొందుతున్న ఈ బాలుడితో మాట్లాడి ధైర్యం చెప్పారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు. అనంతం ఆస్పత్రి మెడికల్ సూపరింటెడెంట్ ఎల్.కిరణ్ కుమార్ ను కలిసి..వివరాలు తెలుసుకున్నారు. ఆస్పత్రి లోపల అంతా పరిశుభ్రంగా వుంచారని అభినందించారు. ఇలాంటి శ్రద్ధ నే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, నాయకులు దుంపల రవి, మంకెన వాసు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ఆవరణను పరిశీలించిన మెజిస్ట్రేట్ ఏరియా జిఎమ్



పినపాక/తరంగాలు
మణుగూరు ప్రథమ శ్రేణి కోర్టు ఆవరణను కోర్టు పరిసరాలను మంగళవారం నాడు మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్ల తో పాటు ఏరియాసింగరేణి జిఎం దుర్గం రాంచందర్ రావు అధికారులు పరిశీలించారు. సింగరేణి సేవ విభాగం ఆధ్వర్యంలో సామాజిక బాధ్యతగా కోర్టు బిల్డింగ్ లోని చిన్నచిన్న మర్మదులు కోర్టు ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడంతోపాటు మట్టి చదును చేయాలన్న మణుగూరు బార్ అసోసియేషన్ అభ్యర్థన మేరకు సింగరేణి అధికారులు కోర్టును పరిశీలించారు ఈ సందర్భంగా సింగరేణి సంస్థ నుంచి ఫైలు. గ్రేటర్ ను ఏర్పాటు చేసి చదువును చేయిస్తామని ఏరియా జిఎం హామీ ఇచ్చారు కోర్టు బిల్డింగ్ ను పూర్తిస్థాయిలో పరిశీలించి తాత్వాలిక మరమ్మతులు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ శ్రీనివాసరావు బీజీఎమ్ పర్సనల్ ఎస్ రమేష్ ఏజీఎం సివిల్ వెంకటేశ్వర్లు ఏరియా ఇంజనీర్ నరసారెడ్డి శ్రీనివాస్ న్యాయవాదులు రమణారెడ్డి విజయసాయి సాంబ అన్వేష్ రుద్ర వెంకట్ నాగార్జున రెడ్డి ఇతర విభాగాల సింగరేణి అధికారులు ఉన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలి

**-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**
**-ఓటర్ టర్న్ ఔట్ పెరిగేలా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాల నిర్వహణ**
**-పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి**






తరంగాలు //భద్రాద్రి కొత్తగూడెం//
రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, పెండింగ్ ఓటరు దరఖాస్తులు వంటి పలు అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, రాబోయే పార్లమెంట్ ఎన్నికలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు ప్రతి జిల్లాలో ఎన్నికల ప్రణాళిక తయారు చేసుకోవాలని, ఓటరు జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ ఏర్పాట్లు, ఈవీఎం యంత్రాలు, నామినేషన్ల ప్రక్రియ పోలింగ్ సిబ్బంది శిక్షణ, మొదలగు అన్ని అంశాలతో కూడిన ప్రణాళిక రూపొందించా లని అన్నారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా పెండింగ్ దరఖాస్తులను ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయో లేదో తనిఖీ చేయాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణలో భాగంగా మరణించిన వ్యక్తుల, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలి వెళ్లిన వారి ఓటు వివరాలు నిబంధనల ప్రకారం తొలగించాలని అన్నారు. ఓటరు జాబితాలో వచ్చే మార్పులపై ఎప్పటి కప్పుడు రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తూ వారికి సమాచారం అందించాలని, రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశపు మినట్స్ కాపీలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. నూతన ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, నూతనంగా మంజూరు చేసిన ఓటర్ కార్డు వివరాలను వెంటనే సంబంధిత ప్రింటర్లకు అందజేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల షెడ్యూల్ ను భారత ఎన్నికల కమీషన్ ప్రకటించిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలలో అమలు చేయాలని, దానికి తగిన విధంగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన మేర పోలింగ్ సిబ్బంది సన్నద్ధం చేసుకోవాలని, ఇటీవల జరిగిన బదిలీల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణలో పాల్గొనే వివిధ బృందాల్లోని సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించు కునేందుకు భారత ఎన్నికల కమిషన్ 85 సంవత్సరాల పైగా వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించిందని, దీనికోసం ప్రత్యేకంగా సంబంధిత ఓటర్లు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఇంటి వద్ద ఓటు హక్కు కల్పించేందుకు ఏర్పాట్ల ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో దివ్యాంగులను మ్యాపింగ్ చేసి పోలింగ్ నాడు వారికి అవసరమైన రవాణా సదుపాయాలను కల్పించాలని, నామినేషన్ దాఖలు ఏర్పాట్లు పక్కాగా చేసుకోవాలని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో పోలింగ్ టర్న్ ఔట్ పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లాలో ఉన్న విద్యా సంస్థల్లో ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్బులు ప్రారంభించి ఓటు ప్రాముఖ్యత గురించి వివరించాలని, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఓటు ప్రాముఖ్యత ప్రజలకు చేరే విధంగా వినూత్న రీతిలో కార్యక్రమాలను అమలు చేయాలని, వివిధ వర్గాలకు చెందిన వారిని తప్పనిసరిగా ఓటింగ్ లో పాల్గొనేలా ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న ఓటర్ అవగాహన కార్యక్రమాల గురించి ఎప్పటి కప్పుడు సామాజిక మాధ్యమాల్లో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలలో ప్రచారం కల్పించాలని అన్నారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, కొత్తగూడెం ఆర్డిఓ మధు, భద్రాచలం ఆర్డీవో దామోదర్, జడ్పీ సీఈవో ప్రసూన రాణి, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, ఎలక్షన్ సెల్ సూపర్డెంట్ ధారా ప్రసాద్, కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్య, భద్రాచలం తాసిల్దార్ శ్రీనివాస్, అశ్వరావుపేట తహసిల్దార్ కృష్ణ ప్రసాద్, పినపాక తహసిల్దార్ రాఘవరెడ్డి, ఇల్లందు తాసిల్దార్ రవి కుమార్ ,మరియు ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొనరు.

# సీఎం టూర్ లో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు

**- జిల్లాకు నిధులు తేవడంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఫెయిల్ అయ్యారు**
**- సోషల్ మీడియా వేదికగా మాజీ ఎమ్మెల్యే రేగా ఫైర్**



పినపాక/తరంగాలు
ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ ను ఓడిస్తెనే రైతులకు భవిషత్ ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు.సీఎం పులుసుబొంత ప్రాజెక్టు ఫైల్ రెడీగా ఉందని మీ హామీలు నిజమైతే క్యాబినెట్ లో పెట్టించండన్నారు. దమ్ముంటే ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి డబ్బులతో పాటు తులం బంగారం, 18 సంవత్సరాల నిండిన బంగారు తల్లులకు రూ.2500 అమలు చేయాలన్నారు. అలాగే మిగిలిన భూములకు పోడు పట్టాలు ఇప్పించాలన్నారు. సీఎం మాటలన్నీ మేకపోతు గాంభీర్యంమే తప్ప ఏమీలేదన్నారు. నిన్నటి సీఎం టూర్ లో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. జిల్లాకు నిధులు తేవడంలో స్థానిక మంత్రులు ఎమ్మెల్యేలు పూర్తిగా విఫలమయ్యారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో సోషల్ మీడియాలో మండిపడ్డారు. రైతుబంధు రైతు బీమా తీసుకున్న వాళ్లని మీరు ఓట్లు అడగరా అంటూ సవాల్ విసిరారు. పోడు పట్టాలకు రైతుబంధు ఇవ్వండన్నారు. మాటలు చెప్పడంలో కాదు చేతలలో చూపించాలన్నారు




## జీరో బిల్లుల కోసం ఎంపీడీవో ఆఫీస్ కు పరుగులు పెడుతున్న జనం



పినపాక/తరంగాలు
గృహజ్యోతి పథకం కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో రేషన్, ఆధార్, కరెంట్ కనెక్షన్ వివరాలు ప్రజాపాలన దరఖాస్తులో సరిగ్గా వ్రాయని వినియోగదారులకు 200 యూనిట్ ల లోపు విద్యుత్ వినియోగించినప్పటికీ ఈ నెల జీరో బిల్లులు రాలేదు. మరల నమోదు చేసుకోవటానికి మండలం నలుమూలలనుండి ఎంపీడీవో ఆఫీసుకు మండుటెండలో పరుగులు పెడుతున్న జనం.

## సేంద్రియ వ్యవసాయం పంట మార్పిడిపై అవగాహన సదస్సు

తరంగాలు/ నడికూడ:
పరకాల రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలతో అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా సేంద్రియ వ్యవసాయం పంట మార్పిడి మామిడిలో పింద రాలకుండా తీసుకునే చర్యలు వడగల్ళుల సమయంలో వివిధ పంటలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు తెగుళ్లు చీడపీడల గురించి శాస్త్రవేత్తలు అధికారులు రైతులకు నేరుగా తెలియజేసినట్లు పరకాల క్లస్టర్ ఏఈఓ శైలజ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల ఉద్యానవన శాఖ అధికారి మధులిక, పరకాల నడికూడ, మండలాల వ్యవసాయ అధికారులు రాజు, అరుణ్, కళ్యాణి, పవన్, కళ్యాణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# ప్రజా దీవెన సభను జయప్రదం చేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు

**-మండల అధ్యక్షుడు గౌడిశాల రామనాథం.**



పినపాక/తరంగాలు
కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక లాంటి వారని అటువంటి ప్రతి కార్యకర్త స్వచ్ఛందంగా తరలివచ్చి మణుగూరులో జరిగిన బహిరంగ సభను జయప్రదం చేసినందుకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి మండల కాంగ్రెస్ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని పార్టీ మండల అధ్యక్షులు గౌడిశాల రామనాథం అన్నారు. ఈ మేరకు బయ్యారం క్రాస్ రోడ్ లో గల కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నందు ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై ఇందిరమ్మ రాజ్యంలోనే అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతాయని ఉద్దేశంతో తెలంగాణలో జరిగిన శాసనసభ ఎన్నికలలో అఖండ మెజారిటీని అందించి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అద్భుత అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే అందించారని అన్నారు. భద్రాద్రి రామయ్య సన్నిధిలో ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించి అనంతరం మణుగూరు ఐటిఐ కళాశాల ప్రాంగణంలో జరిగిన బహిరంగ సదస్సులో పాల్గొనటానికి విచ్చేసిన ముఖ్యమంత్రి జన సందోహాన్ని చూసి ఆనందపడ్డారని పినపాక నియోజకవర్గ మండల వ్యాప్తంగా హాజరై బహిరంగ సభను జయప్రదం చేసినందుకు ప్రతి కార్యకర్తకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం అని మరోసారి నిరూపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, వీరముష్టి నరసింహయ్య, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి బసీరుద్దీన్, గంగిరెడ్డి వెంకటరెడ్డి, వారా శంకర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె మదర్ సాహెబ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జాడి రాంబాబు, కొమరం వెంకటేశ్వర్లు, తోలం అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటేతో స్వీయరక్షణ

**- ఎస్సై గంద్రాతి సతీష్**



తరంగాలు /నరసింహులపేట
కరాటేతో స్వీయరక్షణ కు దోహదపడుతుందని ఎస్సై గంద్రాతి సతీష్ అన్నారు. స్థానిక నర్సింహుల పేట కస్తూర్బా విద్యాలయంలో మంగళవారం కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది కరాటే విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆరంజ్ బెల్ట్, బ్లూ బెల్ట్ , బ్రౌన్ బెల్ట్ కేటగిరీలో సర్టిఫికెట్లు సాధించారు. ఈ కార్యక్రమానికి ఎగ్జామినర్ గా %ఔఖీఖూ% కరాటే రాష్ట్ర అధ్యక్షుడు ఊరుగొండ చంద్రశేఖర్ పరీక్ష నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సర్టిఫికెట్లు అందజేశారు.ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై సతీష్ మాట్లాడుతూ..కరాటే తో బాలికల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందింపజేస్తుందన్నారు. ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుందన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో బాలికలకూ కరాటే ఎంతో ఉపయోగమన్నారు. సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాల నుంచి రక్షణ గా కరాటే అవసరమన్నారు. పాఠశాల స్థాయి నుంచి కరాటే శిక్షణ ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అదికారిణీ మార్త స్వప్న ,తెలంగాణ కరాటే అసోసియేషన్ ఫిజికల్ డైరెక్టర్ మాస్టర్ సోమ శ్రీధర్,పలువురు పాల్గొన్నారు. కరాటే విద్యార్థులు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

# మహిళా సదస్సుకు బయలుదేరిన పరకాల మహిళలు

**-జెండా ఊపి ప్రారంభించిన ఎంపీపీ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి**



తరంగాలు /పరకాల:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం రోజు సాయంత్రం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన మహిళా సదస్సులో పాల్గొనేందుకు పరకాల మండలం నుండి రెండు బస్సులలో వంద మంది మహిళలు వెల్లడం జరిగింది. ఈ బస్సులను మండల పరిషత్ అధ్యక్షులు తక్కల్లపల్లి స్వర్ణలత మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు ఏ.పి.యం క్రాంతి లతో కలిసి జండా ఊపి ప్రారంభించారు. ప్రతి బస్సులో ఒక ఏ.పి.యం, పోలీసు, ఏ.యన్.యం లను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి ఒక్కరికీ ఉదయం బ్రేక్ ఫాస్ట్, టీ, వాటర్ బాటిల్స్, స్నాక్స్ మరియు మధ్యాహ్నం ఘట్కేసర్ లో బోజనం, రాత్రి డిన్నర్ కూడా ఏర్పాటు చేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షులు తక్కల్లపల్లి స్వర్ణలత మాట్లాడుతూ ముఖ్య మంత్రి గత పది సంవత్సరాలుగా వెనక బడిన మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు మహిళా సదస్సు ఏర్పాటు చేయడం సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో విఓఏలు, మహిళ సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# పవన్ వల్లనే పొత్తులు సాధ్యం అయ్యాయి



తరంగాలు-అమరావతి,:
జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గట్టిగా అనుకోకపోతే.. నేడు బీజేపీ, టీడీపీ కలిసేవి కావని భీమవరం మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. నేడు మూడు పార్టీల పొత్తుకు ప్రధాన కారణం పవన్ కళ్యాణ్ అని వివరించారు. పవన్ సమక్షంలో ఆయన జనసేనలో చేరారు. పవన్ కళ్యాణ్ కమిట్ మెంట్, సిద్ధాంతాలు నచ్చి జనసేనలో చేరినట్లు చెప్పారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ.... నీతి నిజాయతీలతో రాజకీయం చేసే నాయకుడు పవన్ కళ్యాణ్ అని చెప్పారు. రాష్ట్రం బాగుండాలి, యువతకు ఉద్యోగాలు రావాలని తపన పడతారని అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని జనసేలోకి వచ్చానని తెలిపారు. పవన్‌ను కలిసిన సమయంలో ఆయన మాటలు తనలో స్ఫూర్తిని ఇచ్చాయన్నారు. రాక్షస పాలనను తరిమి కొట్టాలంటే అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ రాష్ట్ర ప్రజల కోసం పవన్ కళ్యాణ్ ఎన్నో త్యాగాలు చేశారని గుర్తుచేశారు. రాష్ట్రం హితం కోసం అందరినీ కలుపుకుని పవన్ ముందుకు సాగుతున్నారని తెలిపారు. భీమవరంలో ఐదేళ్లుగా ప్రజలు నరకం అనుభవిస్తున్నారని మండిపడ్డారు. జగన్ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఒక్క ఫోన్ కాల్‌కు తనవెంట వేల మంది అభిమానులు ఈరోజు వచ్చారని చెప్పారు. ఈ ఐదేళ్లలో ఎస్సీ, ఎస్టీ కేసులు సహా ఎన్నో కేసులు తన అనుచరులపై పెట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. మత్స్యకారులను కూడా వదల కుండా వైసీపీ నేతలు ఇబ్బందులు పెట్టారని ధ్వజమెత్తారు. తన ప్రాణం ఉన్నంతవరకు పవన్ కళ్యాణ్ అడుగు జాడల్లో నడుస్తానని వివరించారు. నలుగురు సీఎంలను తాను చూశానని.. నిజాయతీగా పాలన చేయాలనే ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ అని చెప్పారు. టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు కలిసి భీమవరానికి పట్టిన పీడను తొలగిద్దామని అన్నారు. పవన్ మీద ఈగ వాలితే.. అవతలి వాడి ప్రాణాలు తీయడానికి అయినా సిద్ధమని హెచ్చరించారు. మనల్ని ఒక దెబ్బ కొడితే.. మనం తిరిగి పది దెబ్బలు కొడతామని వార్నింగ్ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ తపన మొత్తం యువత కోసమేనని తెలిపారు. యువత కోసం నేడు ఎన్ని త్యాగాలు చేశారో ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని రామాంజనేయులు అన్నారు.

# కాంగ్రెస్ పార్టీని, పరకాల ఎమ్మెల్యే రేవూరిని విమర్శించే స్థాయి చల్లా కు లేదు

**-ఈ ఐదు సంవత్సరాలు పార్టీ మారకుండా ఉంటావా ధర్మ రెడ్డి..**
**-బిఆర్ఎస్ పార్టీలో ఎంపీ అభ్యర్థులు కరువు..**
**-సర్పంచులను నిండా ముంచిన ప్రభుత్వం బిఆర్ఎస్..**
**-వంద రోజులు కాకముందే 5 గ్యారంటీలను ఇచ్చిన గొప్ప ముఖ్యమంత్రి రేవంత్..**
**-పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి.**



తరంగాలు /పరకాల:
కాంగ్రెస్ పార్టీని, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ని విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే చల్లాకు లేదని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఆగ్రహం వ్యక్తం చేశారు. పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీను, కట్కూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పార్టీ మారిన వారితో పార్టీకి నష్టం లేదని విమర్శిస్తున్న చల్లా ధర్మారెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సమైక్యవాది పార్టీలో పనిచేసిన తెలంగాణ సాధించిన తర్వాత నీ స్వార్థ ప్రయోజనాల కోసం తెలంగాణ పార్టీలో చేరిన ధర్మరెడ్డి నీవు పార్టీ మారిన వారిని విమర్శించడం విడ్డూరమని అన్నారు. నీలాంటి స్వార్థపరులను పరకాల ప్రాంతంలో ఉండకూడదనే ఉద్దేశంతో ప్రజలందరూ నిన్ను ఓడించారని ఈ ప్రాంతంతో సంబంధం లేని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకున్నారని గుర్తు చేశారు. ఏ పని చేసినా నీ స్వార్థం కోసమే ప్రారంభించి నీ అనుచరులకు కట్టబెట్టిన ఘనత నీదని పరకాల అభివృద్ధి కాకుండా నిరోధించిన వ్యక్తి ఎవరంటే పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అని ఆగ్రహించారు. ఎక్కడ ఖాళీ స్థలం కనబడ్డ కబ్జా చేస్తూ వేల కోట్ల ఆస్తులు సంపాదించిన ధర్మ రెడ్డిని ప్రజలందరూ బొంద పెట్టారని అన్నారు. శ్రీనివాస కాలనీలో కాలనీ కన్నా 6 ఫీట్ల ఎత్తు సైడ్ డ్రైనేజీ కాల్వను పెంచడం వర్షాకాలంలో శ్రీనివాస కాలనీ పరిస్థితి నీళ్లలో మునిగిపోయే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మీ స్వార్థం కోసం ఎత్తు పెంచి నీ కాంట్రాక్టు డబ్బుల కోసం కాలనీకి అన్యాయం చేశారని ఆ కాలనీకి ధర్మారెడ్డి వెళ్తే వారు తరిమి కొడతారని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో నీళ్ల నిధులు ఇవ్వట్లేదని విమర్శిస్తున్న ధర్మ రెడ్డి మీ ప్రభుత్వంలో లక్ష కోట్లు పెట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు వలన ఎవరికి ఉపయోగపడిందని కమిషన్ కోసం కక్కుర్తి పడి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాణ్యత లేని ప్రాజెక్టును నిర్మించి ప్రజల ఆస్తిని కొల్లగొట్టాడని అన్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయలేదని విమర్శిస్తున్న ధర్మారెడ్డికి వంద రోజులు కాకముందుకే తెలంగాణ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కనపడతలేవా అని ప్రశ్నించారు. మీ ప్రభుత్వంలో ఎవరికైనా డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చారా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో నియోజకవర్గంలో ప్రతి గ్రామపంచాయతీ సర్పంచ్ 50 నుండి 80 లక్షల అప్పులపాలై ఆవేదన చెందుతున్న విషయం మీకు తెలవదాని వారందరినీ ముంచిన ఎమ్మెల్యే ధర్మారెడ్డి అని సర్పంచులు తిట్టుతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలువదని చెప్తున్న ధర్మరెడ్డి మీ ఎంపీ అభ్యర్థి ఎవరో చెప్పాలని కాంగ్రెస్ పార్టీకి భయపడి ఇప్పటివరకు బిఆర్ఎస్ పార్టీలో ఎంపీ అభ్యర్థిగా నిలబడేందుకు వ్యక్తి లేదని ఎద్దేవ చేశారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీకి ఒక డిపాజిట్ కూడా రాదని చెప్పారు. నీవు ఐదు సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీని పట్టుకొని ఉండవని త్వరలోనే పార్టీ మారుతావని అన్నారు. ధర్మ రెడ్డి వలన పరకాల తీవ్ర నష్టాల్లో ఉన్నదని గ్రహించి ప్రజలు పరకాల ఎమ్మెల్యేగా రేవూరి ప్రకాశ్ రెడ్డిని గెలిపించుకున్నారని అన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సామాన్య ప్రజలకు న్యాయం చేసే వ్యక్తి అని ఆయన నర్సంపేటను ఎంతో అభివృద్ధి చేశాడని, ఇకనుండి పరకాల కూడా ఎంతో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం రావటంతో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తుందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఏ ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు ఇవ్వకుండా నిరుద్యోగులు ఎంతోమంది ఆత్మహత్య చేసుకున్నారని కెసిఆర్ 10 ఏళ్లు పరిపాలిస్తే 50 సంవత్సరాల అభివృద్ధి వెనుకకు పోయిందని అన్నారు. ఇంకోసారి కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే చల్లా ధర్మ రెడ్డి ఖబర్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరకాల మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ, ఒంటేరు సారయ్య, ఏకు రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోల్గూరి రాజేశ్వరరావు, ఓంటేరు రామ్మూర్తి, పసుల రమేష్, నల్లెలు అనిల్, మార్క రఘుపతి, కోడపాక కర్ణాకర్, ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, పావుశెట్టి వెంకన్న, పల్లెబోయిన శ్రీనివాస్, గూడెం కృష్ణమూర్తి, నారగోని కుమారస్వామి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి స్మగ్లర్ల ను అరెస్ట్ చేసిన హనుమకొండ పోలీసులు




తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి స్మగ్లింగ్ కు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను హనుమకొండ పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ అరెస్టుకు సంబంధించి హనుమకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ తేది 11.03.2024 రోజున సమయం మధ్యాహ్నం సుమారు 01.00 గం. ల సమయం లో కే.సతీష్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,హన్మకొండ పోలీస్ స్టేషన్ తన సిబ్బంది తో పబ్లిక్ గార్డెన్, హన్మకొండ వద్ద వాహనాలు తనికీ చేస్తుండగా జన్ను మనోహర్ తండ్రి సుజయ్ కుమార్, వయస్సు: 22 సంలు, కులము: మాదిగ, వృత్తి: ఎలక్ట్రీషన్, నివాసము. ఇంటి నెంబర్. 58 బ్లాక్, 2-5-142, హౌసింగ్ బోర్డ్ కాలనీ, హన్మకొండ అను వ్యక్తి తన వద్ద 440 గ్రాములు గంజాయి కలిగిఉండగా తనను విచారించగా తనకు 1 సంవత్సరం క్షితం గంజాయి తాగడం అలవాటు అయినది అని, తాను,కశ్యప్ అనే వ్యక్తి గంజాయి ఎక్కువ మొత్తం లో ఎక్కడ దొరుకుతుందా అని ఆరా తీయగా భద్రాచలం లో పవన్ వద్ద దొరుకుతుంది అని తెలుసుకుని తేదీ 28.02.2024 రోజున వారిద్దరూ కశ్యప్ యొక్క సీయట్ కార్ నంబర్ 3906 గల కార్ లో చద్రాచలం కు వెళ్ళి 10,000/- రూపాయలకు కొని గంజా తీసుకొని తీసుకొని వచ్చినారు.హన్మకొండ కు వచ్చినాక కశ్యప్,మనోహర్ కు కిలో గంజాయి ఇచ్చి వెళ్లినాడు తరువాత మనోహర్ తన వద్ద ఉన్న గంజాయి ని 4 చిన్న ప్యాకెట్ లు చేసి 2 ప్యాకెట్ లు చిన్నల సాయి చరణ్ కు, 2 ప్యాకెట్ లు కత్తుల శివశంకర్ అను వారికి ఒక్కొక్క ప్యాకెట్ 500 రూ.ల చొప్పున 4 ప్యాకెట్ లు అమ్మినాడు. కశ్యప్ ను పాత కేసులో స్టేషన్ ఘనపూర్ పోలీస్ లు అరెస్ట్ చేసి జైలుకి పంపినారు అనిచెప్పి, కశ్యప్ యొక్క ఇల్లు చూపించగా, కశ్యప్ ఇంటి దగ్గరలో అతనియొక్క మారుతి సియట్ కార్ నంబర్ %ఝా 03ాూా 3906 గల కార్ డిక్కీ 1240 గ్రాముల ఎండు గంజాయి కలిగిన ప్యాకెట్ లు, విడిగా ఎండు గంజాయి ఉండి గంజాయి పాకింగ్ చేయుటకు స్లిప్ లాక్ కవర్ పాకెట్ లు 2 దొరికినవి సబ్ ఇన్స్పెక్టర్ గంజాయి ని కశ్యప్ కారును సీజ్ చేసినారు, పిర్యాదు చేయగా వారిపై కేసునమోదు చేయనైనది.ఈ మీడియా సమావేశంలో హనుమకొండ ఇన్స్పెక్టర్ వై.సతీష్, ఎస్. ఐ సతీష్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# జల సౌద కార్యాలయంలో సమీక్ష సమావేశం

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

స్టేషన్ ఘణపూర్ నియోజకవర్గ దేవాదుల ప్రాజెక్టు పనుల పురోగతి పై ఎండుతున్న పంటలను కాపాడటానికి నీటి విడుదల పైన హైదరాబాద్ లోని జలసౌద లో ఈ ఎన్ సి( ఓ ఎం) లో నాగేందర్ కార్యాలయం లో సమీక్షా సమావేశం.అధికారుల తో ఏర్పరిచిన ఈ సమీక్ష సమావేశం లో పాల్గొన్న మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఆర్ ఎస్ ఘనపూర్ కెనాల్ ద్వారా సుమారు 49000 ఎకరాలకు నీరందించవచ్చని తానేదారిపల్లి, బోయినిగూడెం,కోమటిగూడెం,కంచనపల్లి, శ్రీమన్నారాయణపురం,నవాబుపేట గ్రామాలను సందర్శించి దిగువ భూములకు నీరు సరఫరా అయ్యే మార్గాల గురించి ఆరా తీశారన్నారు.కాల్వల మీదుగా తానే స్వయంగా పర్యటించి కాల్వల ప్రక్కన ఉన్న చెట్లను పొదలను,తొలగించాలన్నారు.పర్యవేక్షణ లేక కాల్వలో చెట్లు ముళ్ళ పొదలు పెరిగాయన్నారు.చాలా చోట్ల సిమెంట్ లైన్ కూలిందన్నారు.బోయినిగూడెం తూముకు షట్టర్లు లేకపోవడం తో నీరు వృధా అవుతూ మిగతా గ్రామాలకు సాగు నీటి కి ఇబ్బంది కలుగుతందన్నారు. షట్టర్ల అమర్చడం పై ,కాల్వల మరమ్మత్తులకు తక్షణమే



చేయాలని అధికారులతో చర్చించారు. శ్రీమన్నారాయణపురం నుండి బాంజిపేట కాల్వలో ఎక్కువ వర్షపాతం వల్ల ఎక్కువ ఇసుక మేటలు గా ఏర్పడ్డాయి వాటిని తొలగించాలని,ఇరిగేషన్ ఛానళ్ళ ను,తూము కు తూము ల మధ్య పాత్ ను ఏర్పాటు చేయాలని కోరారు.అశ్వారావుపల్లి మెయిన్ కెనాల్ నెల్లుట్ల చెరువు దగ్గర్లో ఉన్నందున పూర్తి మరమ్మత్తులు చెయ్యాల్సిన అవసరముందని 16 ఎల్,18 ఎల్ భూ నిర్వాసితుల తో మాట్లాడి వారికి నష్టపరిహారాన్ని చెల్లించాలన్నారు.నవాబుపేట రిజర్వాయర్ ముందు కుందారం ఫీడర్ ఛానల్ ఓటి ని ఏర్పాటు చేయాలన్నారు.గండి రామారం ఎడమ కాలువ కు ఎక్కువ మోతాదులో నీటిని విడుదల చేయాలన్నారు.ఆర్ ఎస్ ఘనపూర్,అశ్వారావుపల్లి రిజర్వాయర్ నీటిని విడుదల చేయడం వల్ల లక్ష ఎకరాలకు నీటిని అందించవచ్చన్నారు.ఈ సమావేశం లో ఇంజనీర్ ఇన్ చీఫ్ నాగేందర్,సీఈ రమేష్ బాబు,వరంగల్ ఎస్ఈ సుధీర్,మరియు డిఇ లు ,ఏఈ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో కరెంట్ ఏదీ

(మొదటి తరువాయి)

మానవ బాంబునైత.. మట్టిబాంబునైత అని మాట్లాడుతున్నడు. ఇంత అసహనమా..? అంటూ బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు మండిపడ్డారు. తెలంగాణ ఆశలు అడియాసలై దిక్కుతోచని స్థితిలో, భయంకరమైన కరువు కాటలతో కరెంటు కోతలతో.. ఆత్మహత్యలకు, వలసలకు ఆలవాలమైన తెలంగాణను ఎట్లా అభివృద్ధి చేశామో మీకందరికి తెలుసని అన్నారు. తెలంగాణ.. దశ దిశ లేకుండా అన్నమో రామచంద్ర అని అలమటించాం. ఆ రోజు ఎవరికీ విశ్వాసం లేదు. తెలంగాణ అనే మాటనే అసెంబ్లీలో మాట్లాడవద్దనే ఆంక్షలు' ఉండేవని గుర్తు చేశారు. ఆ రోజు నాకున్న పదవులన్నీ విసిరివాళ్ల మోఖానపడేసి తెలంగాణ కచ్చితంగా నిలబడాలి.. కలబడాలి.. సొంత రాష్ట్రం కావాలి.. సొంత రాష్ట్రమైతే తప్ప దిక్కులేదని.. ఒక్కడిగా.. సైన్యంగా.. పిడికెడు మందితో జై తెలంగాణ అని బయలుదేరినం. హైదరాబాద్‌లో చర్చోపచర్చలు. ప్రజల్లోకి వెళ్లాలి.. ప్రజాగర్జన కావాలి. బ్రహ్మాండమైన చైతన్యవంతులైన ప్రజలున్న జిల్లా కరీంనగర్ జిల్లా. ఇది పోరాటాల గడ్డ. ఇక్కడి నుంచే ప్రారంభించాలని చెప్పి ఇదే ఎస్సారార్ కళాశాల మైదానంలో.. ఇదే రాత్రి సమయంలో మే 17న 48 డిగ్రీల ఎండ. అయినా తెలంగాణ ఉద్యమం కోసం ఊపిరిలూదాలని వస్తే ఆనాడు వస్తే తెలంగాణ జెండాను ఆకాశమంత ఎత్తు ఎత్తిన గడ్డ ఈ గడ్డ. ఈ కరీంనగర్ గడ్డ మట్టినే బొట్టుగా పెట్టుకొని.. పిడికిలెత్తి కార్యాచరణ చెప్పి ఉద్యమం కోసం బయలుదేరినట్లు వివరించారు. ఆ తర్వాత కథంతా మీకు తెలుసు. ముందుండి మీరే నన్ను నడిపించారు. కానీ, కాంగ్రెస్ పార్టీ ఎటువంటి పార్టీ. మాతోని నువ్వు గెలిచినవ్ కేసీఆర్.. నీ లెక్కేది.. బిషాద్ ఏంది అని మాట్లాడితే ఆ నాడు కేంద్రమంత్రి పదవి, ఎంపీ పదవి నేలకేసి కొట్టి రారా నా కొడకా కరీంనగర్‌కు అని మళ్లీ ఇక్కడికి వచ్చిన. ఎన్ని కోట్లు ఖర్చు ట్టారో.. ఎన్ని మాయోపాయాలు చేశారో.. మొత్తం రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని గింగిరాలు కొట్టిందే నాకంటే మీకే తెలుసు. బ్రహ్మాండంగా మరోసారి ఇది పదునైన కరీంనగర్ గడ్డ బిడ్డ.. తెలంగాణ అడ్డ అనే పద్ధతిలో 2.50లక్షల మెజారిటీతో నన్ను గెలిపించి మరోసారి తెలంగాణ చైతన్యాన్ని చాటింది ఈ గడ్డ' అన్నారు. తన పదేళ్ల పాలనలో కరెంట్ కోతలు లేవు...ఎకరా కూడా ఎండలేదు. ఇప్పుడు కరెంట్ లేదు. పంటలు ఎండుతున్నా పట్టించుకోవడం లేదన్నారు.

తెలంగాణలోని 33 జిల్లాలకు కేంద్ర ప్రభుత్వం ఒక్క నవోదయ విద్యా సంస్థ కూడా ఇవ్వలేదని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విమర్శించారు. దేశంలోని ఒక్కో జిల్లా ఒక నవోదయ ఇవ్వాలనేది కేంద్ర ప్రభుత్వ చట్టం అని కేసీఆర్ గుర్తు చేశారు. తమకు కూడా నవోదయ విద్యాలయాలు ఇవ్వాలని వంద యాభై ఉత్తరాలు మోదీకి రాశానని.. అయినా ఒక్క నవోదయ కూడా కేంద్రం ఇవ్వలేదని కేసీఆర్ ఆరోపించారు. అలాంటి బీజేపీకి ఒక్క ఓటు కూడా కరీంనగర్ లో వేయొద్దని కేసీఆర్ పిలుపు ఇచ్చారు. దేశవ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలు పెడితే తెలంగాణకు ఒక్కటి కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. కరీంగనర్ లో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన కదనభేరి భారీ బహిరంగ సభకు కేసీఆర్ హాజరై మాట్లాడారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై విమర్శలు చేశారు. కరీంనగర్ ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఇక్కడ ఏం చేశారని ప్రశ్నించారు. రూ.5 పని కూడా చేయలేదని విమర్శించారు. అంతకుముందు ఎంపీగా ఉన్న వినోద్ కుమార్ ఎన్నో పనులు చేశారని అన్నారు. బండి సంజయ్ కు వినోద్ కుమార్ కు ఎంత తేడా ఉందో గమనించాలని కేసీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి గురించి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి తాను మానవ బాంబు అవుతానని మాట్లాడొచ్చా అని ప్రశ్నించారు. తాము కూడా ఇలాంటి మాటలు మాట్లాడగలమని అన్నారు. ఉద్యమ సమయంలో సన్నాసులు, దద్దమ్మలు లాంటి ఘాటు వ్యాఖ్యలు తాను కూడా మాట్లాడానని.. పదేళ్లు సీఎంగా ఉన్నప్పుడు తాను ఎప్పుడూ ఇలాంటి తప్పుడు మాటలు మాట్లాడలేదని గుర్తు చేశారు. కొన్ని సందర్భాల్లో అత్యాశకో, దురాశకో పోయి ప్రజలు మోసపోతరు. మొన్న కూడా మోసపోయి కాంగ్రెస్ పార్టీని గెలిపించారు. ఇప్పుడు 100 రోజుల్లోనే కాంగ్రెస్ పాలన ఎలా ఉందో చూస్తున్నరు. ఆరు చందమామలు, ఏడు సూర్యులు పెడతం అని మాట్లాడిన్రు. ఇవాళ నోటికి మొక్కాలే. 400 హామీలిచ్చిన్రు. ఇప్పుడు రైతుబంధు అడిగితే చెప్పుతో కొడతం అని ఓ మంత్రి అంటడు. బిడ్డా.. రైతుల చెప్పులు చానా బందోబస్తు ఉంటయ్. ఆరు గ్యారంటీల గురించి అడితే.. పండబెట్టి తొక్కుతా, పేగులు మెడలో ఏసుకుంటా.. పెండ మొకానికి రాసుకుంటా.. చీరుతా సంపుతా, మానవ బాంబునైతా అని మాట్లాడుతున్నడు. తెలంగాణ రాష్ట్రానికి, సమాజానికి ఇది గౌరవమా? ఇది ముఖ్యమంత్రి మాట్లాడే భాషనా?' అని కేసీఆర్ మాట్లాడారు. ' నీకు ఏ పరిస్థితి దొరికిందో ముందుకు ఒక మార్గం వేసుకొని సక్రమంగా పని చేయాలి. మొన్నటిదాకా బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉంది. ఇప్పుడు ప్రజలు మీకు అధికారం ఇచ్చిన్రు.. మాకు అభ్యంతరం లేదు. మాకంత ఈర్ష కూడ లేదు. నువ్వు మాకన్నా కుడిచేయి పని చెయ్.. కావాలంటే మాకంటే మంచిగా పని చెయ్. మంచి పేరు తెచ్చుకో. మాతోని పోటీ పడేటట్లు చూసుకో. అంతేకానీ, చీరతము, పండబెట్టి తొక్కుతము.. రైతు బంధు అడిగితే చెప్పుతోని కొడతము లాంటి మాటలు వద్దన్నారు. కరీంనగర్ గడ్డ నుంచి యావత్ తెలంగాణ ప్రజానీకానికి నేను పిలుపునిస్తున్నారు. ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి మానవబాంబు అయితమని మాట్లాడవచ్చునా ? మాకు మాట్లాడరాదా? తిట్టాలంటే తిట్లు తక్కువ ఉన్నయా? ఇవాళ గియాళకు మొదలుపెడితే రేపు గియాళ వరకు మాట్లాడొచ్చు. నేను మాట్లాడినా.. ఉద్యమంలో మాట్లాడాను. తెలంగాణను వ్యతిరేకించినోళ్లను దద్దమ్మలు, సన్నాసులు అన్నాను. సమైక్యవాదం.. సమగ్ర అభివృద్ధి అంటే.. సన్నాసున్నాలారా ఏదిరా అని మాట్లాడిన. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పదేళ్లలో ఒక్కరోజు, సందర్భంలో దురుసుమాటలు విన్నరా? నేను చెప్పే మాటలపై ఆలోచించాలి. తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నాం. బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకున్నాం' అన్నారు కేసీఆర్ కరీంనగర్‌లో అడుగుపెట్టగానే ఈ నేల పులకించిపోయిందని బీఆర్ఎస్ నేత గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ కదనభేరి సభలో గుంగుల కమలాకర్ ప్రసంగిస్తూ.. 2001లో తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా టీఆర్ఎస్ పార్టీని స్థాపించినప్పుడు కేసీఆర్ ఈ కరీంనగర్ గడ్డ నుంచే సింహగర్జణ చేశారని, ఆ తర్వాత విజయవంతంగా లక్ష్యాన్ని సాధించారని గంగుల గుర్తుచేశారు. దళితబంధు, రైతుబంధు లాంటి పథకాలను కేసీఆర్ ప్రభుత్వం ఇక్కడి నుంచే ప్రారంభించి సక్సెస్‌ఫుల్‌గా అమలు చేసిందని చెప్పారు. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల కోసం ఈ కరీంనగర్ గడ్డ నుంచే కదనభేరి మోగించేందుకు కేసీఆర్ వచ్చారని అన్నారు. ఈ కదనభేరితో లోక్‌సభ ఎన్నికల కదనరంగంలో దూకి ఘన విజయం సాధిద్దామని పిలుపు నిచ్చారు. పార్లమెంటులో కొట్లాడి కరీంనగర్‌ను స్మార్ట్ సిటీగా మార్చిన ఘనత అప్పటి మన ఎంపీ వినోద్‌కుమార్‌కే దక్కుతుందని గంగుల అన్నారు.

# దక్షిణాదిపై బిజెపి దృష్టి

తరంగాలు–హైదరాబాద్,:

లోక్ సభ ఎన్నికల్లో 410కి పైగా సీట్లలో విజయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న బీజీపీ అందుకు కార్యాచరణ ప్రారంభించింది. ఎన్డీయే కూటమిలోని పాత మిత్రులను తిరిగి చేర్చుకోవంతో పాటు వాళ్ల సాయంతో దక్షిణాది రాష్ట్రాల్లో పాగా వేయాలని భావిస్తోంది. ఇక దక్షిణ భారతంలో ఒక్క కర్ణాటక మినహా మిగిలిన రాష్ట్రాల్లో పెద్దగా బలం లేకపోవడం.. విజయాలను రుచి చూడకపోవడంతో ఆ లోటును పూడ్చుకోడానికి ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగగానే ప్రధాని మోదీ ఈనెల 15 నుంచి 19 వరకు ఐదు దక్షిణాది రాష్ట్రాల్లో ఐదు రోజులపాటు సుడిగాలి పర్యటించి ప్రజలకు చేరువకానున్నారు. ఈ నెల 16, 18, 19 తేదీల్లో ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ రాష్ట్రంలోని వివిధ చోట్ల ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఈ నెల 15 నుంచి 19 దాకా దక్షిణాది రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు మోదీ సమయం కేటాయించారు. ఇందులో భాగంగా ఈ మూడు తేదీల్లో మూడుచోట్ల పార్టీ పరంగా ఏర్పాటు చేయనున్న బహిరంగసభల్లో ఆయన ప్రసంగిస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అప్పటికి ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అధికారిక కార్యక్రమాలు పెట్టుకోవడం లేదు. పూర్తి స్థాయి ఎన్నికల ప్రచారానికే సమయం కేటాయిస్తున్నారు. మోదీ పర్యటన సందర్భంగా జగిత్యాల, నాగర్‌కర్నూల్, మల్కాజిగిరిలలో సభల నిర్వహణకు రాష్ట్ర పార్టీ సన్నాహాలు ప్రారంభిస్తున్నట్టు పార్టీ నాయకులు తెలిపారు. ఒక్కో చోట నిర్వహించే బహిరంగసభలో రెండు, మూడు లోక్‌సభ నియోజకవర్గాలు కవర్ అయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. జగిత్యాల సభలో నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి లోక్‌సభ స్థానాలు, నాగర్‌కర్నూల్ బహిరంగసభలో నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నల్లగొండ, మల్కాజిగిరి సభలో భువనగిరి, మల్కాజిగిరి, సికింద్రాబాద్ నియోజకవర్గాలు కవరయ్యేలా కార్యక్రమాన్ని పార్టీ నాయకులు సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. చిలకలూరిపేట లో ఈ నెల 17న జరగనున్న టీడీపీ, బీజేపీ , జనసేన మూడు పార్టీల ఉమ్మడి సభ కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరుకానున్నారు. సభను జయప్రదం చేసేందుకు 13 కమిటీలను టీడీపీ నియమించింది. ఈ సభ నిర్వహణ, కమిటీలతో సమన్వయము బాధ్యతను టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు తెలుగుదేశం హైకమాండ్ అప్పగించింది. ఇప్పటికే నరేంద్ర మోదీ పర్యటనను ప్రధాని కార్యాలయం ఖరారు చేసింది. టీడీపీ, జనసేన, బీజేపీ నేతలతో నిన్ననే కమిటీల నియామకం జరిగింది.

# పకడ్బందీగా పదోతరగతి పరీక్షలు

(మొదటి తరువాయి)

అవసరమైతే జామర్లతో సిగ్నల్స్ ఆఫ్ చేయించే యోచనలో అధికారులు ఉన్నారు. విద్యార్థులు, ఇన్విజిలేటర్లు, స్క్వాడ్, సిబ్బందికి ఫోన్లను అందుబాటులో లేకుండా చూడనున్నారు. రూల్స్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. పరీక్ష కేంద్రం నుంచి ప్రశ్న పత్రాలు బయటికి వెళ్లకుండా, మాస్ కాపీయింగ్ జరుగకుండా కట్టుదిట్టంగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గత ఏడాది జరిగిన ఘటనల నేపథ్యంలో ఈసారి పక్కాగా పరీక్షలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 18 నుంచి ఎప్రిల్ 2 వరకు పదోతరగతి పరీక్షలు జరగనున్నాయి. 5.80 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. పదో తరగతి పరీక్షల నిర్వహణపై అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ ఆదేశాలు జారీ చేశారు. పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ క్రమంలో మార్చి 18 నుంచి పదోతరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా సెల్‌ఫోన్ల వినియోగంపై అధికారులు కఠిన ఆంక్షలు విధించారు. గతేడాది వాట్సాప్‌లో ప్రశ్నపత్రాలు హల్‌చల్ చేసిన నేపథ్యంలో అధికారులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. పరీక్షాకేంద్రాలను 'నో సెల్‌ఫోన్' జోన్లుగా ప్రకటించారు. పరీక్ష సిబ్బంది, స్క్వాడ్ సహా ఇతర అధికారులందరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయి. ఇక తనిఖీలకు వచ్చే అధికారులు, కలెక్టర్లు, పోలీస్, విద్యాశాఖ ఉన్నతాధికారులు సెంటర్లల్లోకి సెల్‌ఫోన్లు తీసుకెళ్లడాన్ని అనుమతించరు. వీరు తమ సెల్‌ఫోన్లను పరీక్ష కేంద్రం వెలుపలే పెట్టాల్సి ఉంటుంది. పోలీసులు తనిఖీలు చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తారు. ఒకవేళ ఎవరైనా ఈ నిబంధనలు ఉల్లంఘించి సెల్‌ఫోన్లతో విధులకు హాజరైతే వారిని సస్పెండ్‌చేస్తారు. పేపర్ లీకేజీలకు పాల్పడితే ఉద్యోగం నుంచి తొలగిస్తారు. పరీక్షల నిర్వహణకు రాష్ట్ర వ్యాప్తంగా 2,676 పరీక్షాకేంద్రాలను ఏర్పా టు చేశారు.ఆయాతేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే సైన్స్ పరీక్షకు మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 వరకు, ఒకేషనల్ కోర్సుకు ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు పరీక్ష జరుగుతాయి. పరీక్షల నిర్వహణ దృష్ట్యా రాష్ట్రస్థాయిలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఏమైనా సమస్యలుంటే 040 -23230942 నంబర్‌ను సంప్రదించవచ్చు. ఈ పరీక్షల నిర్వహణ దృష్ట్యా ఇప్పటికే 12 మంది ఉన్నతాధికారులను జిల్లాస్థాయి అబ్జర్వర్లుగా నియమించారు. విద్యార్థుల హాల్‌టికెట్లను ఇప్పటికే స్కూళ్లకు పంపించగా, విద్యార్థులు నేరుగా వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశాన్నిచ్చారు. విద్యార్థులు హాల్‌టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సుల్లో పరీక్షాకేంద్రాల సమీప స్టేషన్ వరకు ఉచితంగా ప్రయాణించవచ్చు. ఇప్పటికే ఎస్సెస్సీ బోర్డు నామినల్‌రోల్స్, ఫొటో అటెండెన్స్ షీట్లు జిల్లాలకు చేర్చగా, తాజా గా ఓఎమ్మార్, ప్రశ్నపత్రాలు, సమాధానాల రాసే పేపర్లు, బుక్‌లెట్‌లను జిల్లాలకు పంపిస్తున్నది.పదోతరగతి పబ్లిక్ పరీక్షల హాల్‌టిక్కెట్లు మార్చి 7న విడుదలైన సంగతి తెలిసిందే. అధికారిక వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లను అందుబాటులో ఉంచారు. పదోతరగతి రెగ్యులర్ విద్యార్థులతోపాటు, ప్రైవేట్, ఓపెన్ స్కూల్, ఒకేషనల్ విద్యార్థుల హాల్‌టికెట్లను కూడా విడుదల చేశారు. తమతమ పాఠశాలల లాగిన్ వివరాలతోపాటు.. తమ పేరు, జిల్లా పేరు, పాఠశాల పేరు, పుట్టిన తేదీ వివరాలు నమోదుచేసి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. షెడ్యూలు ప్రకారం మార్చి 18న ఫస్ట్ లాంగ్వేజ్, మార్చి 19న సెకండ్ లాంగ్వేజ్, మార్చి 21న థర్డ్ లాంగ్వేజ్, మార్చి 23న మ్యాథమెటిక్స్, మార్చి 26న ఫిజికల్ సైన్స్, మార్చి 28న బయలాజికల్ సైన్స్, మార్చి 30న సోషల్ స్టడీస్ పరీక్ష నిర్వహించనున్నారు. ఇక ఏప్రిల్ 1న ఓరియంటెల్ పేపర్–1, ఒకేషనల్ కోర్సులకు, ఏప్రిల్ 2న ఓరియంటెల్ పేపర్–2 పరీక్ష నిర్వహించనున్నారు.

# ఆర్టీసలో కొత్తగగా 25 ఎలక్ట్రిక్ బస్సులు

## –నెక్లెస్ రోడ్డులో ప్రారంభించిన భట్టి
## –ఆర్టీసీ బలోపేతంతో పాటు, రక్షణకు చర్యలు

తరంగాలు–హైదరాబాద్,:




రాష్ట్రంలో టీఎస్ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వచ్చేశాయి. మంగళవారం నాడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... 25 ఎలక్ట్రిక్ బస్సులను ఈరోజు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. గతంలో ఆర్టీసీ సిబ్బంది జీతాల కోసం ఇబ్బంది పడేవారని.. ఆర్టీసీ ఆస్తులను కోల్పోతుందనే ఆందోళన ఉండేదన్నారు. ఆర్టీసీ కార్మికులకు భావ ప్రకటన స్వేచ్ఛ ఉండేది కాదన్నారు. రాష్ట్రంలో సింగరేణి, ఆర్టీసీ సంస్థల్లోనే వేల సంఖ్యలో ఉద్యోగులు ఉంటారని డిప్యూటీ సీఎం అన్నారు. టీఎస్ఆర్టీసీ అభివృద్ధికి ప్రభుత్వ సహాయం అందుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వరంగ సంస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడు కుంటుందన్నారు. మహాలక్ష్మిగా కీర్తించే మహిళలు గౌరవంగా బస్సులో ప్రయాణిస్తున్నారన్నారు. మహిళల టికెట్ డబ్బులను ప్రభుత్వమే ఇస్తుందని తెలిపారు. ఒక కార్మికుడిలా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాలను మూడు నెలల్లోనే అమలు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్, ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ విజయారెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందించేందుకు సరికొత్త బస్సులను అందుబాటులోకి తెస్తోంది. సంస్థ కొత్తగా 22 ఎలక్ట్రిక్ బస్సులను తీసుకొచ్చింది. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ జెండా ఊపి ప్రారంభించారు. పాత మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల స్థానంలో 5వందల బస్సులు అందుబాటులోకి రానున్నాయి. అద్దె ప్రతిపాదికన తీసుకుంటున్న 5వందల ఎయిర్ కండిషన్డ్ బస్సులు...ఆగస్టు నాటికి ప్రయాణికులకు సేవలు అందించనున్నాయి. ఛార్జింగ్ కోసం బీహెచ్‌ఈఎల్, మియాపూర్, కంటోన్మెంట్, హెచ్‌సీయూ, రాణిగంజ్ డిపోల్లో 33 కేవీ పవర్ లైన్లను ఆర్టీసీ తీసుకుంది. నగరంలోని అన్ని రూట్లలోనూ ఏసీ బస్సులు నడవనున్నాయి. మరోవైపు ఆర్టీసీ సొంతంగా...565 డీజిల్ బస్సులు సమకూర్చుకోవాలని నిర్ణయించింది. 300 మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు, 140 ఆర్డినరీ బస్సులు, 125 మెట్రో డీలక్స్‌లు ఉండనున్నాయి. ఈ బస్సులన్నింటిలో మహిళలు ఉచిత ప్రయాణించవచ్చు. ఇప్పటికే ఫిబ్రవరి నెలలో 100 కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. ఇందులో మహాలక్ష్మి పథకం కోసం 90 ఎక్స్‌ప్రెస్ బస్సులను కేటాయించామన్నారు. హైదరాబాద్––శ్రీశైలం మార్గంలో తొలిసారి 10 ఏసీ రాజధాని సర్వీసులను నడుపుతున్నామన్న ఆయన, ఆర్టీసీ చాలా ఆరోగ్యంగా ఉందని, దానికి కారణం ప్రభుత్వమేనని కొనయాడారు. ఆర్టీసీ ఉద్యోగులు ఏడేళ్లుగా ఎదురు చూస్తున్న 21 శాతం ఫిట్ మెంట్ ప్రకటించినందుకు సీఎం, డిప్యూటి సీఎం, మంత్రులకి సజ్జనార్ ధన్యవాదాలు చెప్పారు.

# స్పోర్ట్స్

# ఐసీసీ అవార్డును కైవసం చేసుకున్న యశస్వి జైస్వాల్..!

ప్రస్తుత టీమిండియా ఓపెనర్ యశస్వి జైస్వాల్ క్రికెట్ చరిత్రలో రికార్డుల మోత మోగిస్తున్నాడు అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. తాజాగా ముగిసిన టీమిండియా, ఇంగ్లాండ్ టీంల మధ్య జరిగిన టెస్టు సిరీస్ లో యశస్వి జైస్వాల్ పరుగుల వరద పారించడంతో అనేక కొత్త రికార్డులను సృష్టించాడు. తాజాగా ముగిసిన 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో భాగంగా బ్యాట్‌తో విధ్వంసం సృష్టించి ఇంగ్లాండ్ బౌలర్లని ఉతికిపారేశాడు. ఇందులో ముఖ్యంగా వరుస డబుల్ సెంచరీలు సాధించిన యంగ్ ప్లేయర్ గా జైస్వాల్ రికార్డు బద్దలు కొట్టాడు.ఇక, ఈ సిరీస్ లో యశస్వి జైస్వాల్ 712 రన్స్ చేసి అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఎంతో అద్భుతమైన ఆటతీరుతో ముందుకు వెళు_న్న యశస్వి జైస్వాల్ ను తాజాగా ఐసీసీకి చెందిన అవార్డు వరించింది. ఇక ఈ విషయం చూస్తే.. ఫిబ్రవరి నెలకు గానూ జైస్వాల్ ను " ప్లేయర్ ఆఫ్ ది మంత్ " గా ఐసీసీ ఎన్నుకుంది. ఇక ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు కొరకు జైస్వాల్ తో పాటు న్యూజిలాండ్ నుండి కేన్ విలియమ్సన్, శ్రీలంక నుండి పాతుమ్ నిస్సాంకలు గట్టి పోటీ ఇచ్చారు. ముందుగా ఈ ముగ్గురు ఆటగాళ్లను ప్లేయర్ ఆఫ్ ది మంత్ గా ఐసీసీ నామినేట్ చేయగా.. ఇందులో న్యూజిలాండ్ కు చెందిన కేన్ విలియమ్సన్, శ్రీలంకకు చెందిన పాతుమ్ నిస్సాంకలను వెనక్కినెట్టి జైస్వాల్ ఈ ప్రతిష్టాత్మక ఐసీసీ అవార్డును గెలుపొందాడు. ముందుముందు ప్రపంచంలోనే అత్యుత్తమ ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ గా యశస్వి జైస్వాల్ రాణిస్తాడని అతని గణాంకాలు చెబుతున్నాయని ఐసీసీ ఈ సందర్భంగా తెలిపింది. ఇక ప్రస్తుతం నడుస్తున్న ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ లో అత్యధిక



పరుగులు చేసిన ఆటగాడిగా జైస్వాల్ నిలిచాడని ఐసీసీ పేర్కొంది. గడిచిన నెలలో ఇంగ్లండ్ పై వరుస మ్యాచ్ లలో ఏకంగా రెండు అద్భుతమైన డబుల్ సెంచరీలను సాధించాడు. మొదటి డబుల్ సెంచరీ విశాఖపట్నంలో జరిగిన టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 219 పరుగులు చేసాడు., ఆపై రాజ్ కోట్ లో జరిగిన మరుసటి టెస్టు మ్యాచ్ రెండో ఇన్నింగ్స్ లో డబుల్ సెంచరీని సాధించాడు. ఇకపోతే యశస్వి జైస్వాల్ కేవలం వరుస డబుల్ సెంచరీలు మాత్రమే కాకుండా ఫిబ్రవరి మాసంలో జైస్వాల్ అనేక రికార్డులను కొల్లగొట్టాడు.

## “పాకిస్తాన్ హిందువులు స్వేచ్ఛగా ఉపిరి పీల్చుకుంటారు’



సీఏఏకి మద్దతుగా పాక్ మాజీ స్టార్ క్రికెటర్ డానిష్ కనేరియా పాకిస్తాన్ మాజీ స్టార్ క్రికెటర్ డానిష్ కనేరియా భారత పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) అమలుకు మద్దతు తెలిపారు. 2015కి ముందు భారత్‌కి తరలివెళ్లిన శరణార్థులకు సంబంధించి, సీఏఏ నిబంధనలు పాకిస్తానీ హిందువులందరికీ మంచివని కనేరియా ప్రశంసించారు. పాకిస్తానీ హిందువులు ఇప్పుడు స్వేచ్ఛగా ఊపిరిపీల్చుకోగలుగుతారు అని కనేరియా ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. సీఏఏని అమలు చేసినందుకు భారత ప్రధాని నరేంద్రమోడీకి, హెూమంత్రి అమిత్ షాలకు ధన్యవాదాలు తెలిపారు.పాకిస్తాన్ క్రికెట్ టీంలో లెగ్ స్పిన్నర్‌గా సేవలందించిన డానిష్ కనేరియా, ఆ జట్టుకు ఆడిన రెండో హిందువుగా ప్రసిద్ధి చెందారు. అనిత్ దల్పత్ తర్వాత పాకిస్తాన్ క్రికెట్ టీంకి ప్రాతినిధ్యం వహించారు. ఇటీవల పాక్ జట్టులో తనపై ఇతర క్రికెటర్లు చూపిన మతవివక్షను కూడా ఆయన వెల్లడించారు. తాను హిందువు అని, అఫ్రిది వంటి ఆటగాళ్లు తనపై వివక్ష చూపించేవారని పేర్కొన్నారు. పాకిస్తాన్ తరుపున 2000-2010 క్రికెట్ ఆడిన కనేరియా 61 టెస్టుల్లో 261 వికెట్లు పగగొట్టారు. 18 వన్డేలు ఆడారు. సోమవారం సీఏఏని అమలు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ చట్టం ద్వారా పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ దేశాల్లో మైనారిటీలుగా ఉండీ, మతవివక్ష ఎదుర్కొంటూ భారత దేశానికి శరణార్థులుగా వచ్చిన వారికి ఈ దేశ పౌరసత్వాన్ని ఇస్తుంది. ముస్లిమేతర హిందువులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు మరియు పార్సీకు పౌరసత్వం రానుంది. డిసెంబర్ 21, 2014కి ముందు దేశానికి వచ్చిన వారు మాత్రమే పౌరసత్వానికి అర్హులు.

# ముంబై ఇండియన్స్‌కు సూర్యకుమార్ దూరం!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 మార్చి 22 నుంచి ఆరంభం కానుంది. టోర్నీ తొలి మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడనున్నాయి. ఇక మార్చి 24న నరేంద్ర మోదీ స్టేడియంలో ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ జట్లు ఢీకొట్టనున్నాయి. ఈ మ్యాచ్‌కు ముందు ముంబైకి భారీ షాక్ తగిలింది. స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ మొదటి రెండు మ్యాచులకు దూరం కానున్నాడని సమాచారం. స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ చేయించుకున్న సూర్య ముంబై ఆడే తొలి రెండు మ్యాచ్‌లకు అందుబాటులో ఉండే అవకాశాలు తక్కువగా ఉన్నాయని తెలుస్తోంది?. ఈ ఏడాది ఆరంభంలో స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ చేయించుకున్న సూర్యకుమార్ యాదవ్.. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) వైద్య బృదం పర్యవేక్షణలో ఉన్నాడు. అయితే సూర్య ఇంకా బ్యాటింగ్ ప్రాక్టీస్ ఆరంబించలేదని తెలుస్తోంది. ఇటీవల మిస్టర్ 360 తన పోస్ట్ చేసిన వీడియోలలో ఎక్కడా బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తున్నట్లు లేదు. దీంతో సూర్య ఇంకా పూర్తి ఫిట్‌నెస్ సాధించలేదని అర్థమవుతోంది. ఎన్‌సీఏ అతడికి ఎన్‌ఓసీ ఇచ్చేందుకు మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తోంది.ఒకవేళ సూర్యకుమార్ యాదవ్ తొలి రెండు మ్యాచ్‌లకు దూరమైతే.. ముంబై ఇండియన్స్‌కు ఎదురుదెబ్బే అని చెప్పాలి. ఐపీఎల్ 17వ సీజన్ ఆరంభానికి ఇంకా 10 రోజుల సమయం ఉన్న నేపథ్యంలో సూర్యకుమార్ యాదవ్ పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తాడో లేదో చూడాలి. ఐపీఎల్‌లో 139 మ్యాచులు ఆడిన సూర్య.. 3249 రన్స్ చేశాడు. ఇందులో ఓ సెంచరీ, 21 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. సూర్య చాలా ఏళ్లుగా ముంబైకి ఆడుతున్న విషయం తెలిసిందే.

# టీ20 ప్రపంచకప్ నుంచి మహ్మద్ షమీ ఔట్



జూన్‌లో ప్రపంచకప్ ప్రారంభమవుతుంది. దానికి ముందు జరిగే ఐపీఎల్ 2024 సీజన్ టీమ్ ఇండియా ప్రపంచకప్‌కు సిద్ధం కావడానికి సహాయపడుతుంది. అయితే అంతకుముందే టీమిండియా స్టార్ బౌలర్ మహ్మద్ షమీ కూడా టీ20 ప్రపంచకప్‌నకు దూరమయ్యాడు. మరి, షమీ తిరిగి మళ్లీ భారత జట్టులోకి ఎప్పుడు వస్తాడో తెలుసుకుందాం.. కెట్ ప్రేమికులను ఉర్రూతలూగించే ఐపీఎల్ ప్రారంభానికి మరికొన్ని రోజులు మిగిలి ఉన్నాయి. ఈ మిలియన్ డాలర్ల టోర్నీ మార్చి 22 నుంచి ప్రారంభమై మే నెలాఖరులో ముగుస్తుంది. ఆ తర్వాత టీ20 ప్రపంచకప్ ఫీవర్‌గా మారనుంది. జూన్ నుంచి పొట్టి ప్రపంచకప్ ప్రారంభం కానుండగా, దానికి ముందు జరిగే ఐపీఎల్ టీమ్ ఇండియా ప్రపంచకప్‌కు సన్నద్ధం కావడానికి ఉపయోగపడుతుంది. అయితే, అంతకంటే ముందే టీమిండియాకు షాకింగ్ న్యూస్ వచ్చింది. భారత జట్టు స్టార్ బౌలర్ మహ్మద్ షమీ టీ20 ప్రపంచకప్ ఆడడం అనుమానమేనని తెలుస్తోంది.2023 వన్డే ప్రపంచకప్ తర్వాత గాయం కారణంగా భారత జట్టుకు దూరమైన మహ్మద్ షమీ ప్రస్తుతం పాదాల శస్త్రచికిత్స నుంచి కోలుకుంటున్నాడు. ప్రస్తుత సమాచారం ప్రకారం షమీ ఐపీఎల్‌కు దూరమయ్యాడు. ఇప్పటి వరకు వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. టీ20 ప్రపంచకప్ నుంచి కూడా ఔట్ కానున్నాడు.ఈ ఏడాది సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్‌తో స్వదేశంలో జరగనున్న టెస్టు సిరీస్ ద్వారా షమీ తిరిగి జట్టులోకి రాగలడని షమీ పునరాగమనంపై సమాచారం అందించిన బీసీసీఐ సెక్రటరీ జైషా అన్నారు. అంటే జూన్‌లో జరగనున్న టీ20 ప్రపంచకప్‌నకు షమీ అందుబాటులో ఉండడు. జైషా మాట్లాడుతూ.. షమీకి శస్త్రచికిత్స విజయవంతమైందని, అతడు లండన్ నుంచి భారత్‌కు వచ్చాడని తెలిపాడు. బంగ్లాదేశ్‌తో స్వదేశంలో జరిగే సిరీస్‌తో షమీ తిరిగి జట్టులోకి వచ్చే అవకాశం ఉంది.సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్‌తో రెండు టెస్టులు, మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ తలపడనుంది. జైషా ప్రకారం, ఈ సిరీస్‌లో షమీ టీమ్ ఇండియాకు ప్రాతినిధ్యం వహిస్తాడు. గతేడాది నవంబర్ 2023లో జరిగిన వన్డే ప్రపంచకప్‌లో మహమ్మద్ షమీ అద్భుత ప్రదర్శన చేశాడు. ఆడిన 7 మ్యాచ్‌ల్లో 24 వికెట్లు పడగొట్టి టోర్నీలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు.షమీతో పాటు కేఎల్ రాహుల్ పునరాగమనంపై అప్‌డేట్ ఇస్తూ, కేఎల్ రాహుల్ ప్రస్తుతం ఎన్‌సీఏలో ఉన్నారని, పునరావాసం ప్రారంభించారని జైషా చెప్పారు. అంటే రాబోయే ఐపీఎల్‌లో రాహుల్ ఆడుతున్నట్లు కనిపిస్తోంది.

# ముషీర్ ఖాన్ అద్భుత సెంచరీ



ముంబై, విదర్భ జట్ల మధ్య వాంఖడే స్టేడియంలో జరుగుతున్న రంజీ ట్రోఫీ ఫైనల్ మూడో రోజు ముషీర్ ఖాన్ చరిత్ర సృష్టించాడు. ముంబై రెండో ఇన్నింగ్స్‌లో ముషీర్ అద్భుత సెంచరీ చేశాడు. దీంతో సచిన్ టెండూల్కర్ రికార్డును బద్దలు కొట్టాడు. రంజీ ట్రోఫీ ఫైనల్‌లో సెంచరీ చేసిన ముంబై తరపున అతి పిన్న వయస్కుడైన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ముషీర్ 19 ఏళ్ల 14 రోజుల వయసులో సెంచరీ సాధించాడు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ముషీర్ సెంచరీ సాధించిన సమయంలో క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ స్టేడియంలో కూర్చుని మ్యాచ్ చూస్తుండడం గమనార్హం. అంటే, మాస్టర్ బ్లాస్టర్ ముందే ఈ రికార్డును ముషీర్ బద్దలు కొట్టాడు. సచిన్ టెండూల్కర్ తన 22వ పుట్టినరోజుకు ఒక నెల ముందు 1994-95 సీజన్‌లో పంజాబ్‌పై ఫైనల్‌లో సెంచరీ సాధించాడు. ఆ తర్వాత సచిన్ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ సెంచరీలు సాధించాడు. 19 ఏళ్ల ముషీర్ 255 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. 326 బంతుల్లో 136 పరుగుల ఇన్నింగ్స్ ఆడి ఔట్ అయ్యాడు. కానీ, అప్పటికి ముషీర్ ఈ మ్యాచ్‌లో ముంబైని డ్రైవింగ్ సీట్లో కూర్చోబెట్టాడు. కెప్టెన్ అజింక్య రహానేతో కలిసి 130 పరుగుల భాగస్వామ్యాన్ని, ఆ తర్వాత శ్రేయాస్ అయ్యర్‌తో కలిసి 168 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. 95 పరుగుల ఇన్నింగ్స్ ఆడి శ్రేయాస్ అయ్యర్ కూడా ఔటయ్యాడు. ప్రస్తుతం ముషీర్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్స్‌లో డబుల్ సెంచరీ సాధించాడు. ఆ తర్వాత సెమీఫైనల్లో హాఫ్ సెంచరీ సాధించి ఇప్పుడు ఫైనల్లో సెంచరీ చేసి ముంబైని టైటిల్ దిశగా తీసుకెళ్తున్నాడు. ముషీర్ ఇన్నింగ్స్ 136 పరుగులు చేసి, పెవిలియన్ చేరాడు. రాసే సమయానికి ముంబై తన రెండో ఇన్నింగ్స్‌లో 7 వికెట్ల నష్టానికి 373 పరుగులు చేసింది. ప్రస్తుతం ముంబై ఆధిక్యం 492 పరుగులకు చేరింది. ముషీర్ ఖాన్ అండర్-19 ప్రపంచకప్‌లో కూడా బాగా బ్యాటింగ్ చేశాడు. 7 ఇన్నింగ్స్‌లలో 60 సగటుతో 360 పరుగులు చేశాడు.

# దీప్తి శర్మ ఒంటరి పోరాటం వృధా

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2024లో యూపీ వారియర్జ్ మరియు గుజరాత్ జెయింట్స్ మధ్య బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగింది.ఈ మ్యాచ్‌లో తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన గుజరాత్‌కి ఓపెనర్స్ దగ్గర నుంచి గుడ్ స్టార్ట్ లభించింది.కెప్టెన్ బెత్ మూనీ వీరోచిత ఇన్నింగ్స్ తో గుజరాత్ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 152 పరుగులు చేసింది. కెప్టెన్ బెత్ మూనీ (52 బంతుల్లో 74 నాటౌట్‌బీ 10 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడి హాఫ్ సెంచరీ సాధించగా, లారా వాల్‌వార్ట్ (30 బంతుల్లో 43బీ 8 ఫోర్లు, 1 సిక్స్) రాణించింది. వారియర్జ్ బౌలర్లలో సోఫీ ఎకెల్‌స్టోన్ 3, దీప్తి శర్మ 2 వికెట్లు పడగొట్టారు.153 పరుగులు లక్ష ఛేదనతో ఇన్నింగ్స్ స్టార్ట్ చేసిన వారియర్జ్‌కి “షబ్నమ్” తాను వేసిన మొదటి ఓవర్ లోనే కెప్టెన్ అలెక్స్ హీలీ,ఓనెడౌన్ బాట్స్మన్ చమరి అతపత్తును పెవిలిన్ కి పంపింది. ఆదిలోనే తడబడిన వారియర్జ్‌కి దీప్తి శర్మ(60బంతుల్లో 88: 9ఫోర్లు , 4సిక్సస్ )ఒంటరి పోరాటంతో రాణించినా వారియర్జ్ ఓటమిపాలైంది. నిర్ణీత 20 ఓవర్లలో వారియర్జ్ 5 వికెట్లు కోల్పోయి 144 పరుగులకే పరిమితమైంది. దీప్తితో పాటు పూనమ్ ఖేమ్నర్ (36 బంతుల్లో 36బీ 3 ఫోర్లు, 1 సిక్స్) పోరాడినా వారియర్జ్‌కు గెలిపించలేకపోయారు. చివరి ఓవర్లో 26 పరుగులు అవసరం కాగా దీప్తి 2 సిక్సర్లు సహా 17 పరుగులు సాధించినప్పటికీ వారియర్జ్ లక్ష్యానికి 9 పరుగుల దూరంలో నిలిచిపోయింది.ఈక ఇ మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్ గెలిచినప్పటికీ ప్లే ఆఫ్స్‌కు చేరుకోవడం కష్టమే అవుతుంది.ఒకవేళ గుజరాత్ ప్లే ఆఫ్స్ కి చేరుకోవాలి అంటే ఆర్సీబీ , వారియర్జ్ మిగిలిన మ్యాచ్స్ లో ఓడిపోవాలి అలానే గుజరాత్ అత్యధిక నెట్ రన్ రేట్ తో గెలవలిసి ఉంటుంది. ఢిల్లీ, ముంబై ఇండియన్స్ ఇదివరకే ప్లే ఆఫ్స్ బెర్త్‌లు ఖరారు చేసుకోగా.. ఆర్సీబీ మరో బెర్త్ రేసులో ముందుంజలో ఉంది.





# మళయాల సినిమాలో అనుష్క

కథానాయిక అనుష్క శెట్టి, జయసూర్య జంటగా నటిస్తున్న మలయాళ చిత్రం 'కథనార్– ది వైల్డ్ సోర్సెరర్' రోజిన్ థామస్ దర్శకత్వం వహిస్తున్నారు. మలయాళంలో స్వీటీ మొదటి చిత్రం. ఆమె షూటింగ్‌లో పాల్గొన్న ఫొటోలను దర్శకుడు ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. 'అనుష్క శెట్టి కథనార్‌లో భాగం అయ్యారు. ఆమెతో కలిసి వర్క్ చేస్తున్నందుకు ఆనందంగా ఉంది' అని నోట్ పెట్టారు. అనుష్క న్యూలుక్ చూసిన అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. 'లేడీ సూపర్‌స్టార్ అనుష్కను థియేటర్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం. స్వీటీకి అభిమానులందరి నుంచి శుభాకాంక్షలు' అని కామెంట్స్ పెడుతున్నారు. 'కథనార్' 14 భాషల్లో విడుదలకానుంది. కేరళలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమా రెండు భాగాలుగా విడుదల కానుంది. తెలుగులో దర్శకుడు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క నటిస్తున్నారని సమాచారం. బలమైన కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కుతోందని.. ఇందులో సవాల్‌తో కూడిన పాత్రలో కనిపించనున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. త్వరలో ఈ సినిమా వివరాలను అధికారికంగా ప్రకటించనున్నారు.




# ఆనంద్ సినిమా పవన్ కోసం రాసిందట

ఫలానా హీరోను దృష్టిలో పెట్టుకుని దర్శక, రచయితలు కథను రెడీ చేసుకోగా పలు కారణాల వల్ల అందులో వేరే హీరో నటించడం చిత్ర పరిశ్రమలో అప్పుడప్పుడూ జరుగుతుంటుంది. ఇలా వచ్చిన కొన్ని సినిమాలు ఊహించని విజయం అందుకున్నాయి, మరికొన్ని పరాజయం పొందాయి. ఈ జాబితాలో నిలిచిన ఓ హిట్ చిత్రం గురించి ఆసక్తికర విషయం తెలుసుకుందాం. ఆ మూవీ మరేదో కాదు 'ఆనంద్: మంచి కాఫీలాంటి సినిమా' చదువు పూర్తి కాగానే అమెరికా వెళ్లిన శేఖర్ కమ్ముల సినిమాపై ఆసక్తితో ఉద్యోగానికి రాజీనామా చేసి, ఫిల్మ్ మేకింగ్ కోర్సులో చేరిన సంగతి తెలిసిందే. తన అనుభవాన్ని రంగరించి రాసుకున్న తొలి స్క్రిప్టు 'డాలర్ డ్రీమ్స్'. తెలుగు, ఇంగ్లిష్‌లో రూపొందిన ఆ సినిమా కమర్షియల్‌గా హిట్ కాలేదుగానీ 'బెస్ట్ డెబ్యూ డైరెక్టర్'గా శేఖర్‌కు జాతీయ అవార్డు అందించింది. వసూళ్లపరంగాను విజయం సొంతం చేసుకోవాలనే కసితో తదుపరి ప్రయత్నంగా 'ఆనంద్' స్టోరీని రాసుకున్నారు. పవన్ కల్యాణ్ (ఖజీలిజీని ఐజీ÷ూజీని)ను దృష్టిలో పెట్టుకునే ఈ కథను సిద్ధం చేశానని, కానీ ఆయన్ను సంప్రదించలేదని శేఖర్ ఓ సందర్భంలో తెలిపారు. ఎందుకు మీట్ అవలేదనే విషయాన్ని ప్రస్తావించలేదు. అలా పవన్‌ను ఊహించుకుని రాసుకున్న ఆ స్టోరీలో.. అప్పటికి మూడు సినిమాల అనుభవం ఉన్న రాజా 'ఆనంద్'గా నటించి మంచి క్రేజ్ తెచ్చుకున్నారు. హీరోయిన్‌గా ముందుగా అసిన్, సదాను అనుకున్నా చివరకు ఆ అవకాశం కమలినీ ముఖర్జీకి దక్కింది. చిరంజీవి నటించిన 'శంకర్‌దాదా ఎంబీబీఎస్' రిలీజ్ డేట్‌నే 'ఆనంద్' టీమ్ కూడా ఫిక్స్ చేసుకోవడం అప్పట్లో హాట్ టాపిక్. 2004 అక్టోబరు 15న బాక్సాఫీసు ముందుకొచ్చిన ఈ రెండు చిత్రాలు మంచి విజయాన్ని అందుకున్నాయి. మరోవైపు, పవన్‌పై ఉన్న అభిమానంతో ఆయనతో సినిమా చేసేందుకు శేఖర్ ఆసక్తి చూపిస్తున్నారని, 'లీడర్ 2'ను పవన్ హీరోగా తెరకెక్కించే ఆలోచనలో ఉన్నారంటూ గతంలో జోరుగా ప్రచారం సాగింది.







# సందీప్ కిషన్‌తో త్రినాధరావు సినిమా

విభిన్నమైన కథనాలు ఎంచుకుంటూ సినిమాలు చేస్తున్నారు టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ ఇటీవల 'ఊరుపేరు భైరవకోన' చిత్రంతో ప్రేక్షకులను పలకరించాడు. సందీప్ తన 30వ సినిమాను ప్రకటించారు. 'ఎస్‌కె30' వర్కింగ్ టైటిల్‌ను ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'ధమాకా' మూవీతో మంచి హిట్ అందుకున్న దర్శకుడు త్రినాథరావు నక్కిన ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రానికి ప్రసన్న కుమార్ బెజవాడ కథ, మాటలు అందిస్తున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి. వినోదాత్మక చిత్రంగా తెరకెక్కిస్తారని టాక్ వినిపిస్తుంది. మరోవైపు సందీప్ కోలీవుడ్‌లోనూ సినిమాలు చేస్తున్నారు. ఇటీవల విడుదలైన తమిళ మూవీ 'కెప్టెన్ మిల్లర్'లో కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం 'రాయన్' చిత్రంలో నటిస్తున్నారు. ఈ రెండు సినిమాల్లోనూ ధనుష్ కథానాయకుడు. తండ్రి, కుమారుడు మధ్య జరిగే ఒక కథని వినోదాత్మకంగా రాసుకున్నారు. ముందుగా ఆ కథని శ్రీవిష్ణు, రావు రమేష్ చెయ్యాల్సి వుంది అని తెలిసింది. అయితే 'సామజవరగమన' సినిమా విడుదలవడం, అందులో శ్రీవిష్ణు, నరేష్ ఇద్దరూ కూడా తండ్రీ కొడుకులుగా చెయ్యడం ఆ సినిమా విజయవంతం అవ్వటం తెలిసిన విషయమే. అందుకని శ్రీవిష్ణు మళ్ళీ తండ్రీకొడుకుల కథ, ఇది కూడా వినోదాత్మకంగా ఉండటంతో వెంటనే అలాంటిదే ఎందుకు చెయ్యడం అని అతను ప్రసన్నకుమార్ కథని చెయ్యలేదు అని తెలిసింది. ప్రసన్నకుమార్ మరో శ్రీవిష్ణు చెయ్యను అనగానే, అతని స్థానంలో ఇంకొక నటుడు కోసం చూస్తూ ఈకథని తనకి సన్నితులైన వారికి చెప్పారు. ఆ వ్యక్తి ఈ కథని చిరంజీవి కుమార్తె సుష్మిత కి వినిపించారు, ఆమె వెంటనే కథ బాగుంది అని తన తండ్రి చిరంజీవితో ఈ సినిమా చెయ్యాలని భావించింది. ప్రసన్న కుమార్‌ని పిలిపించి చిరంజీవికి కథ చెప్పించింది అని, చిరంజీవికి బాగా నచ్చిందని ఒక వార్త అప్పట్లో హాల్ చల్ చేసింది. అప్పుడే ఈ సినిమాకి కళ్యాణ్ కృష్ణ దర్శకుడు అనుకున్నారన్న వార్త కూడా వైరల్ అయింది. ఆ కథకి సిద్ధు జొన్నలగడ్డ చిరంజీవి కుమారుడుగా ఇందులో నటించనున్నాడు అన్న వార్త కూడా అప్పట్లో వైరల్ అయిన సంగతి అందరికి తెలిసిన విషయమే. ఏమైందేమో ఏమో సిద్ధు తనకి వేరే సినిమాలతో చాలా బిజీగా ఉండటంతో ఈ చిరంజీవి సినిమా చెయ్యడానికి అవలేదు. చిరంజీవి కూడా ముందుగా ఫాంటసీ సినిమా అయిన 'విశ్వంభర' చేద్దాం అని దర్శకుడు మల్లిడి వసిష్ఠతో చేస్తున్నారు. దానికితోడు సిద్ధు ప్లేస్ లో వేరే నటుల పేర్లు వినిపించినా, ఎందుకో చిరంజీవి ఈ ప్రాజెక్ట్ మీద అంతగా దృష్టి పెట్టలేదు. ఆలా చిరంజీవి తన కుమార్తెతో ప్రకటించిన ఈ సినిమా పక్కకి వెళ్ళిపోయింది. ఇప్పుడు మళ్ళీ అదే కథ తిరిగి తిరిగి సందీప్ కిషన్ దగ్గరికి వచ్చినట్టుగా తెలుస్తోంది. తాజాగా సందీప్ కిషన్, నక్కిన త్రినాథ రావు దర్శకత్వంలో ఎస్కె 30 అంటూ ఒక సినిమాని అధికారికంగా ప్రకటించారు. దీనికి బెజవాడ ప్రసన్న కుమార్ కథ ఇవ్వగా, రాజేష్ దండా నిర్మాత.

# డిమాండ్‌లో ఉన్న నటి మృణాల్ ఠాకూర్

ప్రస్తుతం మృణాళ్‌ఠాకూర్ టైమ్ నడుస్తున్నది. సీతారామం, హాయ్ నాన్న విజయాలతో మంచి దూకుడు మీద ఉన్నది ఈ అందాలభామ. ఈ మహారాష్ట్ర అందానికి మరో అద్భుతమైన అవకాశం వరించిందని ఫిల్మ్‌నగర్ టాక్. త్వరలో ప్రభాస్‌కి జోడీగా కనిపించనున్నదట మృణాళ్‌ఠాకూర్. వివరాల్లోకెళ్తే.. ప్రభాస్ కథానాయకుడిగా దర్శకుడు హను రాఘవపూడి త్వరలో ఓ పీరియాడికల్ డ్రామా తెరకెక్కించనున్నారు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కనున్న ఈ సినిమాకు సంబంధించిన ప్రీప్రొడక్షన్ వర్క్ కూడా ఇప్పటికే మొదలైంది. ఈ సినిమాలో కథానాయికగా మృణాల్‌ని ఎంపిక చేశారన్న వార్త సాంఘిక మాధ్యమాల్లో బాగా వైరల్ అవుతున్నది. అయితే, దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన మాత్రం ఇంకా రాలేదు. అదే నిజమైతే మృణాళ్ రొ÷–టటె విరిగి నేతిలో పడ్డట్టే. ప్రస్తుతం మృణాళ్ 'ఫ్యామిలీస్టార్'లో కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే.



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**